కోప్రాస్ టూత్ పేస్టు
తమ్మ రసాయనద్రవ్యాలు మిశ్రితమైనవన్నాయి
KOPRAS
Highly concentrated
ప్రతిచోటనూ దొరుకుతుంది.

యుద్ధంవల్ల అనేక టూత్ పేస్టుల నాణ్యము మారినది. అయితే "కోప్రాస్" & "టెండర్ గం" టూత్ పేస్టుల గొప్ప నాణ్యము యింకను నిలిచియున్నది.
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ, ఆర్మీనియన్ స్ట్రీట్, మదరాసు.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

316311

Founder ; K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 17-4-1945 No, 14

పూచీ యివ్వబడు
ఉత్తమ తరగతి వజ్రములు
కనీసపు ధరలు
బాపాలాల్ & కంపెనీ (స్థాపితము 1910)
(సరాసరి దిగుమతి చేయువారు)
రత్న బజారు, మద్రాసు.

అమెరికా ప్రముఖపత్రికలలో యూడ్ వెల్టు మరణవృత్తాంత ప్రకటన. డెయిలీన్యూస్, న్యూయార్క్ టైమ్స్, పి. యం., డెయిలీమిర్రర్, న్యూయార్క్ హెరాల్డు ట్రిబ్యూన్, డిసన్, న్యూయార్క్ పోస్టు, న్యూయార్క్ వరల్డు టెలిగ్రామ్, పత్రికలలో అమెరికా అధ్యక్షులు యూడ్ వెల్టు మరణవార్తను మొదటిపేజీలో చాలాప్రధానంగ ప్రకటించినవి. (U. S. O. W. I రేడియోచిత్రం)

బర్లిన్ శివార్లలో అమెరికన్ గస్తీదళాలు

నాజీ సంస్థ ప్రకటన

యుద్ధగమనంలో మార్పు వచ్చినదని రాయిటర్ విలేఖరి

జెక్ సరిహద్దుకు 13 మైళ్లలో మిత్రసేన

న్యూయార్క్, ఏప్రిల్ 15: అమెరికన్ గస్తీదళాలు బర్లిన్ పశ్చిమ శివార్లను చేరినవని జర్మన్ రాజధానినుంచి స్కాండినేవియన్ టెలిగ్రాఫ్ బ్యూరో ప్రకటించిన వార్త స్టాక్‌హోంలోని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ ఏజన్సీకి అందింది. స్కాండినేవియన్ టెలిగ్రాఫ్ బ్యూరో జర్మనుల అధీనం కింద పనిచేస్తున్న సంస్థ.

తీవ్ర ప్రతిఘటన సాగించి అమెరికన్ కవచదళాలను వెనుకకు తరిమివేసినట్లు కూడా ఇదే వార్త తెలుపుతున్నది.

ఎల్బ్ ఒడ్డున రక్షణలు

పశ్చిమరంగంలో యుద్ధగమనంలో మార్పు వచ్చిందని లండన్ నుంచి రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. "ఇప్పటి వరకు శత్రుశ్రేణులను భేదిస్తూ మిత్రబలాలు జర్మనులను ఎల్బ్‌నది ఒడ్డువరకు ఏకధాటిగా పురోగమించినవి. ఎల్బ్ ఒడ్డున కొంత విరామం ఏర్పడింది. మిత్ర విజృంభణలో రెండవదశ ప్రారంభమైంది. రైన్ నదిని మిత్రసేనదాటి సరిగా మూడు వారాల

2 వ పేజీ చూడుడు

ఇటలీలో 8 వ మిత్రసేన విజృంభణ

త్వరలోనే రష్యన్లతో చేతులు కలపవచ్చు

మధ్యధరా ప్రాంత మిత్రప్రధాన కార్యాలయం, ఏప్రిల్ 15: ఉత్తర ఇటలీలో పోరాడుతున్న జర్మన్ బలగాలకు కర్నల్ జనరల్ హెన్రిచ్ ఫాన్ వైటింగాఫ్ అధిపతిగా ఉన్నాడనీ, అక్కడి జర్మన్ సైనికుల సంఖ్య 10 వేలో అంతకు కొంచెం ఎక్కువో ఉండవచ్చనీ, ఐతే ఈ సైనికులలో కాకలు తీరిన వాళ్లు చాలామంది ఉన్నారనీ ఫీల్డుమార్షల్ అలెగ్జాండర్ ప్రకటించాడు.

8 వ సైన్యం కొత్త విజృంభణ ప్రారంభించే సమయంలో పత్రికలవారిని కలుసుకొని ఆయన ఈ ప్రకటన చేశాడు. ఇటలీలో జర్మన్లకు నాశనం దగ్గిరపడుతోందనీ, త్వరలోనే మిత్రసేనలు రష్యన్లతో చేతులు కలుపుతాయనీకూడా అతడు ప్రకటించాడు.

టిబ్రో బలగాలు 14 జర్మన్ డివిజన్లను ఎదుర్కొని ఘోరంగా పోరాడుతున్నాయనికూడా అతడు ప్రకటించాడు.

సిల్లారో నదిమీద తమ స్థావరాన్ని కాపాడుకోవడంలో ఎనిమిదవ సైన్య బలగాలు ప్రబల ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వస్తోంది. ఈ ఉత్తరాన మిత్రబలగాలు బాన్టిగూవద్ద రిమినో నదిని చేరాయి. ఇక్కడ భయంకరమైన యుద్ధం జరుగుతోంది.

ఇమోలాను చుట్టు ముట్టడం జరుగుతోంది. పడమటి కోస్తాను 5 వ సైన్య బలగాలు లిగూరియన్ రహదారి వెంబడే ఇంకా పురోగమించాయి.

రహస్య పత్రాలు నాశం

న్యూయార్క్, ఏప్రిల్ 15: ఏప్రిలు 21 తేదీకి తటస్థరాజ్యాలన్నీ తమతమ వశంలో ఉండే రహస్య పత్రాలన్ని నాశం చేయవలసినదిగా జర్మను ప్రభుత్వం తటస్థ రాజ్యాల ప్రతినిధులను తాఖీదుచేసినట్లు రోమునుంచి మిత్రరేడియో తెలుపుతున్నది.

రూజ్వెల్టు - ట్రూమన్



అధ్యక్షత, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నిక అయిన అనంతరం ఫ్రాంక్లిన్ యూడ్ వెల్టు హారీట్రూమన్‌లు వాషింగ్‌టన్ వైట్‌హౌసులో మొదటిదఫా కలుసుకొనినప్పటి దృశ్యం.

నూతన అధ్యక్షుని కుటుంబం

వాషింగ్‌టన్‌కు అధ్యక్ష ట్రూమన్ ఆగమనం

వాషింగ్టను, ఏప్రిలు 15: కొత్త అమెరికన్ ప్రెసిడెంటను ట్రూమనుగారు నేటిరాత్రి న్యూయార్కు నగరమునుండి వాషింగుటనుకు భార్యా పుత్రికా సమేతులై వచ్చారు.

బర్లిన్‌పై రష్యన్ల విజృంభణ త్వరలో ప్రారంభమౌతుంది

మాస్కో, ఏప్రిల్ 15: రష్యన్ సేనలు ఓడర్, వీస్సా, స్ప్రీనదులవల్ల ఏర్పడిన వంక్తిలో విజృంభణ ప్రారంభించినట్లు ఇక్కడి కేమీ తెలియవలేదు. విజృంభణ ప్రారంభమయేది మటుకు రూఢి ఏ స్థలము, ఎక్కడ ప్రారంభమౌతుందో మాత్రం రహస్యంగా ఉంచబడింది.

వియన్నాకు ఉత్తరంగానూ, ఈశాన్యంగానూ ఏర్పడిన సోల్జుఖిన్ బలగాలు క్రేగ్ దిశగా చాలాసుంచుకు చేరుతూన్నాయి.

వియన్నా పరిసరంలోని పారిశ్రామిక కేంద్రమైన ప్లోయిస్టిడాక్, నూవికోవస్కీ సేనల వశమైంది. దీనితో వియన్నా పూర్తిగా లోపలికెళ్లే. వియన్నాకు ఉత్తరంగా 6 మైళ్లలో ఉన్న కోర్నూ బగ్గుకూడా స్వాధీనమైంది. వియన్నానుంచి ఉత్తరానికి పారిపోతున్న జర్మన్లను రష్యనులు తరిమేశారు.

వియన్నాకు పడమటను 25 మైళ్లలో ఉన్న సెంట్ పోయెల్టెన్ రష్యన్ల చేతిక్కింది. ఈ పట్నం జర్మన్లకు చాలా బలంగా ఊరికి నట్టిది.

సోవియట్ బలగాలు కోనిగ్స్‌బర్గు నుంచి పడమరగానూ, వాయవ్యంగానూ 10 మైళ్లు విజృంభించి రామ్‌లాండ్ ద్వీపకల్పం వాయవ్యభాగాన్ని శత్రువుశేషం చేశాయి. 60 పైచిలుకు జనావాసాలు వశమైనాయి.

ఝుకోవ్ విజృంభణగురించి జర్మన్ల వార్తలు

బర్లిన్, ఏప్రిల్ 15: 60 మైళ్ల రంగంలో విజృంభించిన ఝుకోవ్ మొదటగానే టాంకులనూ, శతఘ్నులనూ రంగంలో కదిలించాడనీ, జర్మన్ కవచములు అక్కడక్కడ విచ్ఛేదమైనాయనీ జర్మనులు ప్రకటించారు.

రష్యనులు కస్ట్రిన్‌కు పడమటను కొన్ని ప్రదేశాలు గెల్చారు. రత్నలిపంగా కోనియట్ డిప్యూటీ పైన్యాధిపతి

రష్యను విదేశాంగమంత్రి

వాషింగ్టను, ఏప్రిలు 15: సాన్‌ఫ్రాంసిస్కో సభకు రష్యా తరఫున రష్యను విదేశాంగమంత్రి యగు మోలొటోవు హాజరగునని నేడు వాషింగుటను నగరంలో అమెరికను అధికారులు ప్రకటించారు. అందువల్ల ఈ సాన్‌ఫ్రాంసిస్కోలో జయప్రదంగా సాగుచున్నే ఉత్సాహం కలిగించి, అమెరికను ప్రెసిడెంటగు ట్రూమనుగారిని వాషింగుటను నగరంలో మోలటోవుగారు సందర్శిస్తారు.

చిరకాలయుద్ధం

సిడ్నీ, ఏప్రిలు 15: ఆస్ట్రేలియను సేనాధిపతియగు జనరలు సర్ థామస్ బ్లామీగారు నేడు రేడియోలో ప్రసంగిస్తూ పసిఫిక్కు రంగంలో యుద్ధం ఎంతకాలం జరుగునో ఊహించి చెప్పడానికి వీలు లేదన్నారు.

బర్లిన్‌కు 31 మైళ్లలో ఉన్నానని సోవియట్ అధికారివార్త.

దక్షిణజర్మనీలో జర్మన్ల ప్రతిఘటన

డెకోస్లోవాకియాలోని ఒలోమోకు ఆగ్నేయాన ఉన్న ఒక ప్రదేశం నుంచి ఆస్ట్రియా లోని ఆల్పైన్ లోయవరకూ గల రంగంలో ఇప్పుడు జర్మన్లు రష్యన్లను ప్రబలంగా ప్రతిఘటిస్తున్నారు. జర్మన్లు 24 గంటలలో 10 సార్లు తిరుగుబాడులు చేశారు. 3 కవచదళాలను యుద్ధంలోకి ఉపకించారు.

వియన్నాలో భూగర్భంలో ఉన్న ఒక జర్మన్ కారాగార భిత్తికి రష్యన్ల స్వాధీనమైంది. అందులో 2 లక్షలమంది జర్మన్లు జర్మనీనుంచి వచ్చి సరిచేస్తున్నారు. యుద్ధకాల మిలిటరీ సామాగ్రికాగల భిత్తికి కూడా కవచ కేంద్రమైంది. ఈ పార్టీలో కొంత భాగం గోడలు, లోపల పని చేస్తోంది. ఇట్లాగే దుస్తులు తయారు చేసే భిత్తికి కూడా ఒక కవచం కలదు.

రూజ్వెల్టు అంత్యక్రియలు

పెద్దకొడుకుకు కడసారి చూపైనా అందలేదు

న్యూయార్కు, ఏప్రిల్ 15: రూజ్వెల్టు శవాన్ని ఇవ్వాళ పొద్దున ఆయన ఇంటికి గ్రంథాలయానికి మధ్యనున్న తోటలో భూస్థాపితం చేశారు. ఆయన కుటుంబస్థులూ, అనేకమంది ప్రభుత్వోద్యోగులూ, సైనికులూ అంత్యక్రియలకు హాజరైనారు. ఈ సెన్‌హోవర్ మొదలైన అనేకమంది ప్రముఖులూ, పౌరులూ పంపిన పువ్వులు సమాధిసమీపాన గుట్టలుగాపడి ఉన్నాయి. హైడ్రేంజ్యా బాణ, జోమినికాల నుంచి మూడు చిన్న పెట్టెలలో వచ్చిన మట్టిని ఆదేశాల రాయబారులు సమాధిలో పెట్టారు.

కెనడా ప్రధాని మెకన్జీకింగ్ ఒట్టావా నుంచి రైలులోవచ్చి అంత్యక్రియలకు హాజరైనారు.

రూజ్‌వెల్టు శవాన్ని సమాధిలో పెట్టేందుకు ముందు 21 ఫిరంగులు పేల్చారు.

శవాన్ని సమాధిలో పెడుతూన్నప్పుడు కొత్త అధ్యక్షుడు ట్రూమన్ సమాధి పక్కనే నుంచున్నాడు.

రూజ్వెల్టు శవాన్ని వుంచిన పెట్టెపైన నల్లసుడులు కప్పి, పైన అమెరికా జెండాను పరచి 7 సార్లు సాగ్లు లో పెట్టెను సమాధి దగ్గరకు తీసుకుపోయారు. పార్టు వనకనే రూజ్‌వెల్టు భార్య, కూతురూ, అల్లుడూ నడిచారు.

రూజ్‌వెల్టు పెద్దకొడుకు జేమ్స్ రూజ్‌వెల్టు మణిలాసుంచి ఇవ్వాళ వచ్చాడు. పాపం, ఆతడు రావడం అరగంట ఆలస్యం అవడంవల్ల కడసారి తండ్రి దేహాన్ని చూడడమైనా పడలేదు.

మిత్రవిజయ ప్రయోజనం

ఏమిటని గాంధిమహాత్ముని ప్రశ్న

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, ఏప్రిలు 14: "1942 సం॥ ఆగస్టుమాసంలో జరిగిన అల్లరులకు కాంగ్రెసువారే బాధ్యులు" అని శేష్టికతో ఇండియా గవర్నమెంటువారు ప్రకటించిన గ్రంథములోని విషయములను భంగించుచు గాంధిమహాత్ముడు గవర్నమెంటువారికి కొన్ని దేశులు వ్రాసియుండెను. 1942-44 సం॥లలో గవర్నమెంటుకు గాంధీజికి జరిగిన ఉత్తరప్రత్యుత్తరములను ఒక గ్రంథరూపంగా నేడు ప్రకటించారు. ఈ గ్రంథమునకు 7-3-45 తేదీని గాంధీ మహాత్ముడొక పీఠికను యీ క్రిందిరీతిగా వ్రాసెను.

యుద్ధం యీసంవత్సరంలోగాని, వచ్చే సంవత్సరంలోగాని పూర్తికావచ్చు. మిత్రమండలికి విజయం లభింపగలదు. కాని, భారతదేశంవంటి రాజ్యాలు మిత్రమండలికి పాదాక్రాంతమై యున్నంతకాలము ఇది నామమాత్రమైన విజయమే యగును. అట్టిస్థితిలో ఈ యుద్ధం పూర్తికాగానే, మరొక ప్రళయభీకరమైన యుద్ధము నకు ఈ యుద్ధం ఉపోద్ఘాతమవుతుంది.

నేనున్నూ ముఖ్యులైన కాంగ్రెసు నాయకులున్నూ అరెస్టుచేయబడినప్పుడు దేశంలో జరిగిన అల్లరులను స్వయంగా చూచినవారి ద్వారా, అనేక విషయాలు తెలిసికొని శ్రద్ధగా పరిశీలించాను. అందువల్ల నేను నా లేఖలలో వ్రాసిన అంశములను దిద్దుకోవలసిన అగత్యం నాకు కన్పించుటలేదు.

సత్యము అహింసావిధానమునకు అన్యదేశీయుల సహాయముకూడా ఉండవలసిన కాదు. ఎవరైనే యీ చేతాన్ని పీడించుచున్నారో వారే యీ అహింసా తత్వమునకు తోడ్పడినయెడల అందుకంటే ప్రశస్తమైన సహాయమింకొకటి యుండదు. అట్టిచో, భారతదేశ స్వాతంత్ర్యము చాలా త్వరగా లభిస్తుంది. వారు తోడ్పడకపోయినప్పటికీ, స్వాతంత్ర్యం విధిగా లభిస్తుందికాని ఆలస్యంగా లభిస్తుంది.

2 వ పేజీ చూడుడు

రూజ్‌వెల్ట్ సతి

రూజ్‌వెల్టు సతియున్నూ ఆమె కుటుంబములోని వారును వాషింగుటన్‌లోని వైటుహౌసుకు తిరిగివచ్చారు.

వాసనసభలవల్ల సాధ్యంకానిది సత్యాగ్రహంవల్లను సాధ్యం

బొంబయిలో గాంధిజీ ఉపన్యాసం

బొంబై, ఏప్రిల్ 15: ఇవ్వాళ ప్రార్థన సమయంలో గాంధీజీ కొంకణ్ సేవా సంఘపు హాజరైనవారిని ఉద్దేశించి, చిన్న ఉపన్యాసం చేశాడు. ఈవారంలో గాంధీజీ డాక్టర్ల సలహామై మహాబలేశ్వరం వెళతాడు.

ఉపన్యాసంలో ఆయన తన స్నేహితులొకరితో జరిగిన సంభాషణ ప్రస్తావించాడు. "గాంధేయుడు అంటే ఎటువంటి వ్యక్తో తెలుపవలసిందనీ, ఈ విషయమై ప్రజలు చాలా గజిబిజ పడుచున్నారనీ ఆన్నేహితుడు అడిగాడు. గాంధేయుడు అనదగినవాడు భారతదేశంలోనే లేడు. నేనే అటువంటి వ్యక్తినికానా. నేను ప్రత్యేకం ఒక సిద్ధాంతాన్ని స్థాపించలేదు. సత్యాగ్రహమని, మార్గం చెప్పకొంటున్నాను. త్రాపే అహింసా పరుడను. కాకపోతే అట్లా ఉండడానికి ప్రయత్నిస్తున్నాను. మీ మందహాసంకూడా అహింసాపరులు అవాలని నాకోరిక.

దక్షిణాఫ్రికాలో నేను బహుశక్తిమంతిగా ఉండి, ఎదురైన బిబ్బందులు అసంఖ్యాకమైనప్పుడు నేను ఈ సత్యాగ్రహాన్ని కనిపెట్టాను. అది 1906 లో. శాసన సభలలో సభ్యులయి చేసేదానికంటే



సత్యాగ్రహంలోనే ఎక్కువ సాధించవచ్చు. నే చెప్పేదూ, ఆయాదేశ స్థానికసంస్థల సభ్యత్వంకూడా పనికిరాదని కాదు. అహింసా పద్ధతి సహాయ నిరాకరణం చాలా శక్తివంతమైనది. సంస్కారభాగం నేను చెప్పిన 15 మాత్రల కార్యక్రమంలో ఇమిడి ఉంది. అందులోనే సత్యాగ్రహం ఉంది.

సత్యాగ్రహాన్ని నేను కేవలం ఒకవిధానంగా యంచనలేదు. అది నాజీవితం. దాని ద్వారానే నేను దేవుణ్ణి ముఖాముఖీ చూడవలిచాను. సత్యాగ్రహానికి అంత శక్తి ఉన్నప్పుడు, అందరూ దాన్ని అవ

3 వ పేజీ చూడుడు

ఇండియా గవర్నమెంటు

3% మొదటి డెవలప్‌మెంటు ఋణము
1970 - 75.

16-4-1945 నుండి సమదుచందాలకు దొరకును.

చందాలు రు. 40 కోట్లకు చేరినవెంటనేగాని, ఏసందర్భములోనైనను 18-4-1945 దాటకుండాగాని, ముందుగా తెలియపరచకుండానే, ఋణము ముగింపబడును.

జారీచేయు ఖరీదు నూటికి రు 97/- లు.

15-10-1945 తేదీనాడు చెల్లింపబడునని తెలియజేయబడిన 1945 - 55, 5% ఆదాయపుపన్నులేని ఋణము (Income Tax Free Loan) గూడ, యీ చందాలుగా అంగీకరింపబడును. మార్చుకొనుటకు యిచ్చిన ప్రతి రు 100/- ల నామినల్ మొత్తమునకు రు 102-8-0 ల వంతున తీసికొనబడును.

బొంబాయి, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ, మద్రాసులోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ యిండియా ఆఫీసులలోను, ఇతర స్థలములలో యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలలోను, గవర్నమెంటు ట్రెజరీ లన్నిటిలోను దరఖాస్తులు తీసికొనబడును.

పూర్తి వివరములు, పైన తెలిపిన యే ఆఫీసులనుండిగాని, బ్రాంచీల నుండిగాని, ట్రెజరీలనుండిగాని తెలిసికొనవచ్చును.

ది భారతలక్ష్మి బ్యాంకు లిమిటెడ్,
మచిలీపట్నం.
బ్రాంచీలు:—గుడివాడ - నరసాపురం - బొబ్బిలి.
వైస్ ప్రెసిడెంటు ఆఫ్ డైరెక్టర్సు:
శ్రీ రావు బహదూర్ రావు స్వతంత్రులపాటి రామకృష్ణయ్యగారు బి.ఎ., బి.ఎల్., మాజీ మంత్రి, బొబ్బిలి, K. C. I. E.

ఫిక్సెడ్ డిపాజిట్లు	12 మాసములకు	3¼% p. a.
డిట్టో	6 మాసములకు	3% p. a.
సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు		2½% p. a.
కరెంటు డిపాజిట్లు		½% p. a.

బహుమతులు, క్యాలెండర్లు, పెట్టెలు మొదలైన అన్నిరకముల డిపాజిట్లు అంగీకరింపబడును.
పత్రాలు పిలుచు సదుపాయములు కలవు. అమ్ముట వగైరా బ్యాంకింగులు, అప్పులు, పీడకాగితాలు యిచ్చుట మొదలైన అన్ని విధములు బ్యాంకింగు సౌకర్యములు తగినట్లు చేయబడును. వివరములకు వ్రాసిన బడయగలరు.
మచిలీపట్నము, 12-4-45.
భోగరాజు వేంకటరత్నం,
మేనేజింగు డైరెక్టరు.

గంటలపంచాంగం

పార్థివ సం॥ నిజచైత్ర శు॥ పంచమి
1945 సం॥ ఏప్రిల్ 17 మంగళవారం
సూ॥ సం॥ ఉ 6-21 మృ ప 1-37 వర్జ్యం రా 9-56 మొ 11-31 కు.

శు॥ షష్టి ఏప్రిల్ 18 బుధవారం
బు॥ సం॥ ఉ 7-13 పష్ట తె 6-26 ఆర్ద్రా ప 1-18 వర్జ్యం రా 1-25 మొ 3-21 కు.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ నిజచైత్ర శు॥ పంచమి
మంగళవారము

నేటి భారతప్రభుత్వం

భారతదేశంలో ప్రస్తుతం అమలులోవుండేది జాతీయ ప్రభుత్వమేనని వేవెల్ ప్రభు విదివరకొకతూరి ప్రవచించాడు. మహత్తరమైన ఈ సత్యాన్ని ఇంతలో మనమెక్కడ మరిచిపోతామో అనే ఆందోళనతో కావచ్చు, వేవెల్ ప్రభువు కనుసన్నలలో మెలగుతూవుండే వారి కార్యవర్గ సభ్యుడు సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ మొన మొన్న లండనులో మాట్లాడుతూ అంతకంటె వొక అడుగు ముందు వేశాడు. సర్ ఫిరోజ్ గారి నోటినుంచి అక్షరలక్షలు చేయజాలిన ఈ క్రింది అమూల్య వాక్యరత్నాలు వెలువడినవి: "కాగితంమీద భారతదేశానికి అధినివేశ ప్రతిపత్తి లభించివుండకపోవచ్చు. కాని, భారతదేశం ఇప్పటికే అధినివేశ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నది. ఈ సంగతి బహుశా బ్రిటిషు ప్రభుత్వంవారికి కూడా తెలియకపోవచ్చు!"

గత పన్నెండవతేదితో ముగిసిన కేంద్రశాసనసభా సమావేశాన్ని స్థూలంగానైనా ఒక్కమారు సింహావలోకనం చేసినట్లయితే ప్రభువుగారి ప్రకటనలో గాని, వారి తాబేదారులైన సర్ ఫిరోజ్‌గారి ప్రగల్భాలలో గాని ఏమాత్రం పటుత్వంవుందో బోధపడుతుంది.

భారతశాసనసభ కిప్పటికి పదేండ్లు దాటినవి. పాతవడి, నిర్జీవమైన ఈ శాసనసభ ప్రజాభిప్రాయానికి ప్రతిబింబమని చెప్పవీలు లేదు. అకృత్రిమమైన ప్రతినిధ్య స్వభావాన్ని కేంద్రశాసనసభ్యులు ఈనాటి కేనాడో కోల్పోయినారు. గత రెండు మాసములోనూ భారతశాసనసభా కార్యక్రమాన్ని పర్యాలోచించినప్పుడు భారతదేశంలో 'జాతీయప్రభుత్వం' కానక్కర లేదు, 'అధినివేశస్వాతంత్ర్యమూ' కాబనిలేదు, సామాన్య నాగరక ప్రమాణాలకు సరిపెట్టదగిన నామమాత్ర ప్రభుత్వమైనా అధికారంలో వున్నదా అనేసందేహం ఎంతటి ముందుమతికైనా కలగకపోదు. ప్రభుత్వంవారి సమావేశంలో నాలుగు ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టదలచిరి. వాటిలో ఆర్థికబిల్లుకు రాజప్రతినిధిచే సర్టిఫై చేయబడవలసిన అవస్థపట్టింది. ఇన్‌కంటాక్సు, ఇన్‌హ్యూరెన్సు బిల్లులు రెంటినీ ప్రభుత్వంవారు సడమత్రంగా విరమించుకోవలసి వచ్చింది. ఎస్టేటుడ్యూటీ బిల్లును ప్రభుత్వంవారు అసలు సభలో ప్రవేశపెట్టనేలేదు. ఇక, ఈ రెండుమాసముల సమావేశంలోనూ ఒక్కసారి తప్ప వోటింగులో ప్రభుత్వంవారు గెలిచినదెన్నడూ లేదు. ఏవిషయంమీదగాని వోట్లుపుచ్చుకున్నప్పుడల్లా ప్రతికూలపక్షం అత్యధిక సంఖ్యాకులుగా జయమందనిలిగింది. 48 రోజులలో ప్రభుత్వం 21 మారులు ఓడిపోయింది. ఒక్కొకనాడు రెండు మూడు పరాజయాలు సైతం తప్పినవి కావు. అధికారులుగాని, అనధికారులుగాని మొత్తం 40 మంది నామినేటుడు సభ్యులున్నా, ఎనమండుగురు బిరోపియను సభ్యులున్నూ అనవరతము ప్రభుత్వపక్షమవలంబించవలసినవారైనప్పుడు ప్రతికూలపక్ష విజయం యొక్క విలువను చక్కగా గమనించనచ్చు. యుద్ధానంతర నిర్మాణము, వాణిజ్యసంరక్షణలు, విదేశాలలో ప్రచారము, దక్షిణాఫ్రికా సమస్య, బట్టలకరవు, అధికార దుర్వినియోగము మొదలైన విషయములమీద గత సమావేశంలో జరిగిన చర్చలు ప్రజలకూ, ప్రభుత్వంవారికి, బయటి ప్రపంచానికి కూడా కనువిప్పుగా వుండకతప్పవు. కాంగ్రెసు సభ్యులందరూ శాసనసభకు హాజరు అవుతూవుంటం చేతనూ, కాంగ్రెసు, ముస్లింలీగు పార్టీలమధ్య అనేకవిషయాల్లో సామరస్యం కుదరడంచేతనూ ప్రతికూలపక్షం ఇంతటి విజయపరంపరను సాధించినమాట వాస్తవమే. కాని, దీనినిబట్టి ప్రజాప్రతినిధులలో విభేదము లున్నంతవరకు మాత్రమే పరప్రభుత్వం నిలవగలుగుతుందనీ, ప్రజాప్రతినిధు లేకీభవించిన మరుక్షణాన ప్రభుత్వంయొక్క నిజస్వరూపం బయటపడుతుందనీ స్పష్టపడటంలేదా? పాతవడి, ప్రాతినిధ్య స్వభావాన్ని కోల్పోయినప్రస్తుత శాసనసభలోనే ప్రభుత్వ మింతదిక్కుమాలిన స్థితిలో వున్నప్పుడు, పకాలంలో ఎన్నికలు జరిగి, సక్రమంగా ఏర్పాటయిన శాసనసభలో ప్రభుత్వ మేయడవులు పట్టవలసివచ్చేదో! కాని, ప్రస్తుత భారతప్రభుత్వం ప్రజలకే మాత్రం బాధ్యతవహించి వుండలేదు. బాధ్యతాయుత ప్రభుత్వం కాకపోవటం చేతనే ఎన్ని పరాజయాలు సంఘటించినా, ఎంతటి పరాభవం వాటిల్లినా, జీవముడిగి కూడా ప్రభుత్వం నేడు అధికారంలోవుండటం సంభవిస్తున్నది. చట్టబద్ధమైన ప్రభుత్వం ప్రధాన సమస్యలమీద ఇంతటి పరాజయంపొంది, అధికారంలో వుండటం హిందూదేశంలో తప్ప ప్రపంచంలో మరేదేశంలోనూ కాంచలేము. ఐనప్పటికీ నేటి భారతప్రభుత్వమే వేవెల్ ప్రభువుచేత 'జాతీయప్రభుత్వమ'నీ, సర్ ఫిరోజ్ ఖాన్‌గారిచేత 'అధినివేశస్వాతంత్ర్యమ'నీ అభివర్ణించబడింది!

బర్లిన్ పతనం కాగానే

జర్మనులకు అంత్యసందేశం?

లండన్, ఏప్రిల్ 15: బర్లిన్ నగరపరపంకాగానే ఆస్ట్రియకి ప్రతిఘటన పాటించే జర్మన్ సేనలకు మిత్ర రాజ్యాలు వారం, పదిరోజుల గడువుతో అంత్యసందేశాన్ని అందచేసి లొంగిపోకపోతే నాశనం చేయవచ్చునని "రేడియో ఎక్స్‌ప్రెస్", "రేడియో పెయిల్" రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

[illegible]

భారతస్వాతంత్ర్యం

దక్షిణాఫ్రికా ప్రధాని స్మట్స్ వాంఛ

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, ఏప్రిల్ 14: దక్షిణాఫ్రికానుంచి గాంధిమహాత్ముని కుమారుడైన మణిలాలు గాంధీగారు నేడు బొంబాయి వచ్చారు. వారు మా విలేఖరితో మాట్లాడుతూ యిలా అన్నారు.

"గత జనవరిమాసంలో నేను ఇండియానుంచి తిరిగి దక్షిణాఫ్రికా జిల్లా సర్వేయరు బ్రిటిష్ దక్షిణాఫ్రికా ప్రధాని యగు జనరలు స్మట్సుగారిని కలుసుకున్నాను. వారు చాలా ఆదరణాభిమానంతో గాంధీజీ ఆరోగ్యం ఎట్లా ఉన్నదని కుశల ప్రశ్నలు అడిగారు. భారతదేశానికి త్వరలోనే స్వాతంత్ర్యం లభించవలెననియన్నట్లు నేనాని కోరుచున్నాడు. భారతీయుల విషయంలో స్మట్సుగారి వైఖరి యిప్పటి వలె చాలా మార్పు చెందింది. వర్తక వ్యాపార విషయంలో భారతీయులను బహిష్కరించి ప్రత్యేకించడం ఆయన ఒప్పుకోవడం లేదు. భారతీయుల నివాసములు ప్రత్యేకింపబడి ఉండవలెననే న్యాయశాసన నిబంధనలు లేకుండా భారతీయుల మకాములు విడిగా ఉండవలెనని ఆయన అభిప్రాయం.

"దక్షిణాఫ్రికాలోని భారతీయ కాంగ్రెసు కొలదిమంది లాభంకొరకే వ్యవహరిస్తోంది. ప్రజాసామాన్య క్షేమమును గమనించకుండా ప్రత్యేక వ్యక్తుల ప్రయోజన లాభములను కాపాడుచున్నది. దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసు తాలూకు పెద్దలు దక్షిణాఫ్రికాలోని హైకమిషనరును ఇండియాకు పిలిపించి వేయవలెనని తీర్మానం చేశారు. కాని హైకమిషనరు తిరిగి దక్షిణాఫ్రికాకు రాగానే, ఆయనకు స్వాగతమిచ్చారు." దక్షిణాఫ్రికా భారతీయుల ముఖ్య సమస్యలను గూర్చి తండ్రిగారు పలహారాలను తెలుసుకొనుటకై శ్రీమణిలాలు గాంధీగారు ఇండియాకు వచ్చారు. ఇండియా గవర్నమెంటువారు బ్రిటిష్ దక్షిణాఫ్రికా యేజన్సీ కొన్ని ప్రతికూల నర్వలను జరుపదలంచినట్లుగా నటించుచున్నారని 'శ్రీ మణిలాలు గాంధీగారు అన్నారు. దక్షిణాఫ్రికాలోని ట్రేడ్ కమిషనరు యిటీవలనే ఇండియాకు తిరిగి వచ్చియున్నారు. దక్షిణాఫ్రికా లోని ఇండియా హైకమిషనరు శ్రీ రామారావు దేశముఖ్‌గారి వద్దకు వెళ్లినప్పుడు ట్రేడ్ కమిషనరును కలుసుకొని మణిలాలు గాంధీగారు మాట్లాడవలసిన తటస్థించింది. ట్రేడ్ కమిషనర్ అనేఉద్యోగి యిక్కడ నియమింపబడవలసిన ప్రయోజనం ఏమిటి అని అడిగితే విశేష ప్రయోజనం ఏమీ లేదని ఆయన జవాబు చెప్పాడు. ఇతర దేశాలలో కూడా ఇండియా తరపున నియమిస్తున్నారు గనుక యిక్కడ కూడా నియమించినా రన్నారు.

మహాత్ముని మహాబలేశ్వర మకాం

బొంబాయి ఏప్రిలు 14 గాంధిమహాత్ముడు పేసంగిలో మకాం చేయుటకు బొంబాయినుండి యీనెల 20 తేదీని ప్రయాణమై మహాబలేశ్వరమునకు పోగలరు. కాని, యీలోగా రాజకీయపరిస్థితులలో ఏవైనా క్రొత్త విశేషాలు సంభవిస్తే బొంబాయిలోనే యింకా కొన్ని దినాలు ఆయన ఉండవచ్చును. ఈలోగా వేవెలు ప్రభువు ఏవైన ప్రకటనచేస్తేగాని, కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులు విడుదల అయితే గాని ఆయన ప్రయాణం ఆగిపోవచ్చును. ఆయనకు నమ్మకమైన బంటులుగా పని చేసిన మహారథులందరూ నేడు యిక్కడ బొంబాయిలో సమావేశమైనప్పుడే అరెస్టు చేయబడ్డారు. తిరిగి విడుదలయై యిక్కడనే వారందరిని ఒకసారి కలిసికొనవలం మహాత్ముడికు చాలా సంతోషదాయకముగా నుండగలదు.

చిమూర్ శిక్షితుల కుటుంబీలకు రూ 35 వేలు

బొంబాయి, ఏప్రిల్ 13: గాంధీమహాత్ముని 75 జన్మదినోత్సవం సందర్భమున "గాంధీజీ" అనే పేరుతో ఒక గ్రంథము ప్రకటింపబడింది. దీని అమ్మకమువల్ల రూ 24 వేలు లాభం వచ్చింది. ఈ మొత్తము నేడు గాంధీమహాత్మునకు పెద్దయాపంగా అందజేయబడెను.

నేడు 7 గురు పెద్దమనుష్యులు ఏ విధమైన ఆడంబరము లేకుండా మహాత్ముడు బసచేసియున్న ఓర్లా భవనంలోకి వచ్చారు. వారొక పెద్ద ద్రవ్య మొత్తమును కంటతీసుకొని వస్తున్నారని ఎవరూ అనుకోలేదు. ఉరికిన విధింపబడిన చిమూరు అట్టిక్షైలీల కుటుంబీకుల పోషణకొరకై యీ రెండు వేల రూపాయలు 35 వేలు వీరు సమర్పించారు. ఒకవేళ శిక్షితులకు మరణదండన తొలగిపోయినచో వారు తిరిగి ఏదైనా జీవనోపాధి చూచుకొనే నిమిత్తం యీ ముట్టం వారి కివ్వవచ్చునన్నారు. 1942 ఆగస్టులో జరిగిన సంఘటనల సందర్భంలో అసువు శిక్షలకు పాలైనవారి ఎడల [illegible] మాపుచు బొంబాయి లోని పండిబంగారు వర్తకులు యిద్దరికు ఒక తీర్మానం చేశారు. ఆ తీర్మాన ఫలితంగా యీ మొత్తము నేడు గాంధీమహాత్ముడికి యివ్వబడెను. (స్వ. వి.)

పశ్చిమరంగం

1 వ పేజీ తరువాయి

పైంది. ఈ మూడు వారాలలో జాపాపు 300 మైళ్ల పురోగమనం నిర్విరామంగా సాగింది. ఎల్బీనదికి ఒడ్డున జర్మనులు అనేక రక్షణ స్థానాలను ఏర్పాటు చేసుకున్నట్టు నిజం. కొత్త సైనికులను నాజీలు ఈ స్థానాలలో నియోగించారు. పెద్ద పెద్ద ఫిరంగులను సమాయత్తపరిచారు. విమాన బలాన్ని సైతం ప్రయోగిస్తున్నారు. ఎల్బీ నదిని నాటడానికి జనరల్ అయిసెన్ హోవర్ తన ప్రధాన సైనికబలాన్ని తేనలసి వుంటుంది.

జర్మన్ రాజధాని ప్రాంగణంలో మిత్రసేనలు అట్టే కాలం వేచివుండవలసిన అవసరం లేదు. బ్రిటిష్ అమెరికన్ ప్రధాన సైనికబలాలు వచ్చి చేరినతర్వాత ఏరోజునా బర్లిన్ రక్షణల విచ్ఛేదన సంభవించవచ్చు. ఓడర్ నది ఒడ్డున రష్యనులు ప్రారంభించే కొత్త విజృంభణ ఫలితంగా సైనా బర్లిన్ రక్షణలు పతనంకావచ్చు."

అమెరికన్ ప్రథమసైన్యం కృత్రిమ పెట్రోల్ ఉత్పత్తి కేంద్రమైన ల్యూనా అనే పట్టణాన్ని పట్టుకున్నది. ఇది లీప్జిగ్‌కు 12 మైళ్లు పశ్చిమంగా వున్నది. జంకర్ విమాన ఉత్పత్తికి ప్రధాన కేంద్రమైన కోథెన్ అనే పట్టణం (డెస్సాకు 14 మైళ్లు నైరుతిగావున్నది) కూడా పతనమైంది. సంయుక్త సైన్య అగ్రభాగాలు డెస్సాకు దక్షిణంగా ఎల్బీనదికి 5 మైళ్ల దూరంలో చేరినవి. ఇది బర్లిన్‌కు 48 మైళ్లు నైరుతిదిశన వున్నది. హాఫ్ అనే పట్టణంలో ఇంటింటివద్దనూ తీవ్ర యుద్ధం జరుగుచున్నది.

లీప్జిగ్ - ల్యూనా ప్రాంతాన్ని జర్మనులు చాలా ప్రధానమైనదిగా భావించి, బర్లిన్ పరిసరాలలో కంటే అక్కడ ఎక్కువ విమాన విధ్వంస సిరంగులు ఏర్పాటుచేశారు. ఒక్క ల్యూనాలోనే అన్ని రకాలవి కలసి 700 ఫిరంగులు కనిపించినవి.

డాన్‌జిగ్ ఓడ్రేలో ప్రముఖ పారిశ్రామిక కేంద్ర మైన్ట్జ్ పశ్చిమభాగంలోకి మిత్రసేనలు చొచ్చుకువచ్చినట్లు జర్మన్ వార్తా సంస్థ ప్రకటిస్తున్నది. ఇది డ్రెస్డెన్‌కు 35 మైళ్లు నైరుతిదిశగావున్నది.

అమెరికన్ ప్రథమ సైన్యం, నాలుగు సైన్యం ఏకకాలమైనా కిలపడ్డు నాలుగు సైన్య కాల్బల దళాలు డెస్సాకు రాయవ్యంగా 12 మైళ్లలోవున్న బార్బీవద్దవున్నవి. హార్జ్ పర్వతాలలో మిత్ర కాల్బలం 4 మైళ్లు ముందుకుపోగలిగింది.

మధ్య జర్మనీలో యుద్ధ తీవ్రత ఎక్కువైందని జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది. అమెరికనులు సార్‌నదిని దాటి తూర్పుకు పురోగమించారు.

జనరల్ పాటన్ సేనలు సెవ్ నదికు 13 మైళ్లదూరంలో చేరినవని తృతీయ సైన్యరంగంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

డెయుర్ పట్టణం లొంగిపోకుండా చూడాలా దానిలోవున్న వందలాది జర్మనులు ప్రయత్నించారు. అంతట మిత్ర విమానాలు ఒక్కుమ్మడిగా విజృంభించి పట్టణాన్ని నుగ్గునుగ్గుచేసి నశింపచేసినవి.

రెచ్చి రసాదాగ్ల కూటమి జ్వాలీ కెనడియన్ సేనల వశమైంది. విశిష్ట చిహ్నంగా లలో జర్మన్ ప్రతిఘటన ఎక్కువవుతున్నది.

జనరల్ వెన్‌క్లర్క్ తాంకు బలాలు రోయన్ అనే పట్టణంలో ఈ మధ్యాహ్నము ప్రవేశించినట్లు ఫ్రెంచి యుద్ధ శాఖామంత్రి ప్రకటన తెలియజేస్తున్నది.

రష్యన్‌రంగంలో సనిచేసిన ఫీల్డు మార్షల్ బుమ్‌సు వాయవ్య జర్మనీలో నాజీ సేనాధిపతిగా నియమించినట్లు బ్రిటిషు సేనలతోవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. మధ్య, దక్షిణ జర్మనీలలో నాజీసేనలపై మార్షల్ కెస్సలరింగ్ అధ్యక్షం వహిస్తున్నాడు.

ఫ్రెంచికోస్తాలో విస్తానాలపై ముట్టడి

ఫ్రెంచి పశ్చిమ కోస్తాలో అక్కడక్కడ చెదురుగా వున్న జర్మన్ సైనిక స్థానాలను భూమ్యాకాశ సముద్రమార్గాలను సన్నద్ధతోముఖంగా విజృంభించి తుడిచివేయడానికి యీరోజు కార్యక్రమం ప్రారంభమైందని సుప్రీమ్ కార్యాలయ ప్రత్యేక ప్రకటన తెలియజేస్తున్నది. ఫ్రెంచి నావికులకూడా యింగుకు సహాయపడుతున్నవి. చెదరుగావున్న ఈస్థానాలలో దాదాపు లక్ష మంది జర్మన్ సైనికులు వున్నారని అంచనా.

యూర్ పరగణాలో దాదాపు 23 వేల మంది జర్మన్ సైనికులున్న ఒక స్థానాన్ని మిత్రబలాలు స్వాధీన పరుచుకొన్నది.

"జాతీయోద్యమంలో అగ్రగామిగుంటూరు"

గుంటూరు జిల్లా సప్తమ రైతుసభ

రావిచిన అమ్మయ్యగారి స్వాగతోపన్యాసం

తెనాలి ఏప్రిల్ 15: గుంటూరు జిల్లా ఏడో రైతుమహాసభకు విచ్చేసినవారందరికీ స్వాగతం చెబుతూ ఆంధ్ర జాతీయోద్యమ చరిత్రలో అగ్రగామి గుంటూరుజిల్లా అని ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ రావిచిన అమ్మయ్యగారు ఉపన్యాసక్రమంలో తెలిపారు. మార్చి 28, 29 తేదీలలో జరగవలసిన రాష్ట్ర రైతుమహాసభను ప్రభుత్వం నిషేధించిన సంగతి తెలవుతూ ఈ జిల్లా సభ అప్పుడే జరగవలసింది. ఇపుడు జరుగుతున్నదని ప్రభుత్వంవారు ఉరేగింపును నిషేధించినా సభను ఆటంకపరచలేదనీ చెప్పారు.

సభా నిర్వహణకు వస్తు రూపంగాను ధన రూపంగాను విరివిగా జూనాలుచేసిన వారందరికీ కృతజ్ఞత తెలుపుతూ ప్రజలే సత్సంప్రదాయాలు ఏర్పరచవలసిన వారని హెచ్చరించారు.

రైతు ఉద్యమంలో చీలికలు రైతాంగానికి అనర్థ హేతువు కనుక ఈ మహాసభ గుంటూరు జిల్లా రైతులుకే కాక ఆంధ్ర రైతులందరికీ జాతి, మత రాజకీయ వివాద రహితమైన ఐక్య రైతు ఉద్యమానికి ఒరవడి పెట్టగలదని ఆశిస్తూ జిల్లా రైతాంగ మంతా ఇందుకు పాటుబడవలెనని శ్రీ అమ్మయ్యగారు విన్నవించారు.

ఆహ్వానం అంగీకరించి సభా నిర్వాహణకు విచ్చేసిన నాయకులకు కృతజ్ఞత తెలుపుతూ వారిని ఒకొక్కరినే సభవారికి తెలియజేశారు.

పతాకోత్సవం చేసే శ్రీ రావి నారాయణరెడ్డిగారు సైజాంరాష్ట్రాంధ్ర మహాసభాధ్యక్షులు. సభను ప్రారంభించే శ్రీ పి. సి. జోషిగారు, ఆలిండియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మహాసభాధ్యక్షత వహించే శ్రీ కడియాల గోపాలరావుగారు ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు. ఉపన్యాసం చెప్పే కూర్ చంద్ర సింగ్‌గారు 1930 ఘర్వాలీపటాలంలో ఉండి పరారులపై పేల్చు నిరాకరించినందున 15 ఏండ్లు జైలుశాలలో ఉండివచ్చిన దీరుడు.

ప్రదర్శనాలు, మహాసభ జరపటానికి కోట్లాది వ్యక్తులకు, సంస్థలకు, కృష్ణా జిల్లా వలంటీరు దళానికి కృతజ్ఞత తెల్పి అమ్మయ్యగారు ఉపన్యాసం ముగించారు

దేశాయ్-లియాఖత్ సూచన

అందరూ బలపరచ తగినవని రాజాజీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: "మనం ఎప్పుడూ ఆశిమీదనే జీవించుతూ ఉంటాము. అలాంటప్పుడు ప్రపంచం అంధకార బంధురమైఉన్నా, మనం మంచినే ఆశిస్తూ జీవితం శ్రేయస్కరం" అని శ్రీ రాజగోపాలాచారిగారు 'డెయిలీటెలీ' పత్రిక విలేఖరికిచ్చిన ఇంటర్ వ్యూలో చెప్పినారు. వేవెల్ రాయబారం గురించి రాజాజీ అభిప్రాయం తెలుసుకోగోరినాడు ఈ విలేఖరి.

"ఆచరణకు అంగీకృతంగాని అతని అభిప్రాయాలను తెలుసుకోటానికి ఎందుకు ప్రయత్నించరు?" అని రాజాగోపాలాచారిగారు ఎదురు ప్రశ్న వేసినారు.

సంభాషణ రాజకీయ సమస్యలపై చర్చకిందకూ పరిణమించేసరికి "నేను కేవలం తాత్కాలికుణ్ణి వేచి ఆగండి" అని అన్నారు.

"నాయకులందరిలోకీ మీరు కార్యవాదులు. ఇతరులందరికంటే కూడా మీరు రాజకీయాలలో వాస్తవికతను ప్రవేశపెట్టడానికి బాగా ప్రయత్నించారు." అని విలేఖరి అన్నాడు. సంభాషణ కొంతసేపు జరిగింది.

ప్రశ్న: ఎమర్జెన్సీ, చర్చిల్ ఫోరణిని చూస్తూంటే, పెద్ద మార్పులకు ఏమైనా అవకాశం ఉన్నట్లు కనిపిస్తున్నదా?

జవాబు: లేదు.

ప్రశ్న: అలాంటప్పుడు కేవలం నేటి కేంద్ర కార్యవర్గాన్ని పునర్నిర్మించినంత మాత్రాన మన కోరికలు ఫలించుతాయా?

జవాబు: ఈలాంటి ప్రశ్నలేవీ ఎన్నడూ ఖచ్చితంగా, గట్టిగా ఏమీ చెప్పలేరు ప్రస్తుత దుస్థితిని పరిసమాప్తి చేయడానికి ఎక్కడ ప్రారంభించాలి. ఎక్కడ ప్రారంభించినా మనం ముందుకు పోగలం కేంద్రంలో ప్రజా ప్రతి ప్రతినిధులు ఉంటంలో చాలా తేడావుంది. అసమర్థత, లంచగొండితనం, నిర్బంధాల మధ్య ఉన్నాం మనం ఇప్పుడు. కేంద్ర ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు వుంటే ప్రజలకు చాలా సహాయంగా వుంటుంది. తమ బాధలన్నీ తీరినట్టు వారు భావిస్తారు.

ప్రశ్న: దేశాయ్-లియాఖత్ ప్రతిపాదనల స్వభావ స్వరూపం ఏమిటి?

జవాబు: నా కెంత తెలుసునో మీకూ అంత తెలిసి వుంటుంది.

ప్రశ్న: మీరు దేశాయ్ వల్లభభాయ్‌గార్లతో ముచ్చటించారు గదా?

జవాబు: నేను దేశాయ్‌గారితో సంప్రదించినాను. వారి ప్రయత్నములు ఫలప్రదమగుగాక యని ఆశీర్వదించినాను. పంత్‌గారు జబ్బుగానూ, బుహీనంగానూ వున్నారు. మేము రాజకీయా లేమి మాట్లాడలేదు.

ప్రశ్న: భారత సమస్యా పరిష్కారానికి మత సమస్య ప్రబల అంతరాయం అనే బ్రిటిష్‌వారి వాదనకు మీ సమాధానం ఏమిటి?

జవాబు: ఇందుకు సరియైన సమాధానాన్ని తయారుచేయడానికే గాంధీజీ శిష్యాగార్ని కలుసుకున్నాను.

ప్రశ్న: ఈ సంభాషణల సందర్భంలో గాంధిజీ ప్రయత్నాల్లో ఏమైనా లోపంవుందా?

జవాబు: లేదు. [illegible] తికి లేదు. తనకు వీలైనంతా గానూ చేసినారు. ఆ విషయం నాకు తెలుసు. మేము

ప్రశ్న: అయితే ఇప్పుడు గారు ధూర్గాంతరం ఏమిటి?

జవాబు: ఆ ప్రయత్నాల్లో ఏమైనా మనం దేశాయ్ ప్రతిపాదనలను, ప్రయత్నాలను బలపర్చవలె. వీరు విఫలమైతే ఎలాంటి మరకటులూ లేక మనం సర్వప్రతిపాదనలు ఆలోచించాలి. గాంధిజీ గారు విరచిన పాకిస్తాన్ ప్రతిపాదనను నిరాకరించి సంయుక్త ముస్లింల దృష్ట్యాయా సే సర్వప్రతిపాదనలే అనుకూలమైనవి. శాంతికొరకూ, జాతీయ స్వాతంత్ర్యంకొరకూ హిందువులు వీటిని అంగీకరించాలి.

ప్రశ్న: కాంగ్రెస్ కార్యకర్తలు ఆమోదానికిలోబడి తిరిగి పదవుల స్వీకరించాలనే ప్రస్తుత కాంగ్రెస్ రాజకీయ ధోరణిపై మీ అభిప్రాయం ఏమిటి?

జవాబు: మనం బాధ్యత నావహించినా గాని ప్రస్తుత స్థితిని అభివృద్ధి పరచలేమనీ, ఈ విషమాస్థితి తొలగించలేమనీ నమ్మేవారిలో నేనొకణ్ణి గనుక ఈ క్రొత్త ధోరణికి నేను తప్పకుండ స్వాగతం ఇస్తాను.

'శ్వేతజాతుల దురాశపోవాలి'

"భారత స్వాతంత్ర్య సమస్యే ప్రధానసమస్య"

పంజాబు పౌరసత్వసభలో భూలాభాయి ప్రసంగం

లాహోరు, ఏప్రిల్ 15: పంజాబు పౌరస్వత్వ హక్కులమహాసభకు శ్రీ భూలాభాయి దేశాయిగారు ఈ సాయంత్రం అధ్యక్షత వహించి ఇలా ప్రసంగించారు. "క్రిస్టి కాయుడు ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ మనకొక సందేశాన్ని ఇచ్చిపోయాడు. అంతర్జాతీయ పౌరస్వత్వ విధానం ఏవిధంగా వుండవలసిందీ తెలుసుకోడానికి ఆసందేశం సహాయపడుతుంది. కేవలం మన శత్రువులను జయించినంతమాత్రానవలదని ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు ఒకప్పుడు ప్రకటించాడు.

ఈ భయంకర యుద్ధానికి హేతువులైన భయ సంశయాలను, అజ్ఞానాంధకారాన్ని కూడా జయించడం అవసరమని అమెరికా అధ్యక్షుడు ఉద్ఘాటించాడు...జర్మనీ, జపానుల పరాభూత్వ సంతరం, ప్రపంచ పరిస్థితి ఏవిధంగా వుంటుందన్న ప్రశ్న వస్తున్నది. శత్రురాజ్యాలు ఓడిపోయిన తర్వాత కూడా, ఇవే సమస్యలు యథాప్రకారంగా ప్రపంచాన్ని వేధించి నట్లయితే, యుద్ధరంగంలో లక్షోపలక్షల మంది సైనికుల బలీ, కోట్లకొలదీ ధనవ్యయం వృథా అయిపోయినట్లే మాట నిజం. ప్రపంచం యుద్ధానంతరం కూడా ఇదే పద్ధతిలో వుండబోతున్నట్లయితే, శ్వేతజాతుల దురాశా పీడతొలగి పోయిందని ఏ విధంగా చెప్పగలము?

ప్రపంచంలో దురాశాభావం, పేరాశభావం తొలగిపోవంతకాలం ఇదేమాదిరిగా యుద్ధపరంపర, విధ్వంసపరంపర, సాగవలసిందేకదా? అప్పుడు భావి ప్రపంచగతి ఏమిగానూ? యుద్ధంలో దాస్యజాతులు తమ తమ స్వాతంత్ర్యాన్ని కాంక్షించేకదా పోరాడుతున్నవి? ఈ జాతులవారి గతి యుద్ధానంతరం కూడా దాస్యమే అయినట్లయితే, ఇంత భయంకరమైన యుద్ధాన్ని వృథాగా సాగించినట్లేనని రూజ్‌వెల్టు ప్రకటనలోని ఉద్దేశం. జావా సుమత్రా దీవులకు తిరిగి యథాప్రకారంగా హాలెండుకు, ఇండో-చైనాను ఫ్రాన్సుకు, మలయాను ఇంగ్లండుకు, అంటగట్టి, బర్మా, భారతదేశాలను బ్రిటిషు సామ్రాజ్యాధిపత్యం కిందనే వుంచదలచిన పక్షంలో, ఈ యుద్ధంలో మనం శ్రద్ధవహించవలసిన అగత్యమే లేదని నిర్మొహమాటంగా చెప్పవచ్చు. అట్టి పరిస్థితిలో ఈ యుద్ధంలో మనం శ్రద్ధవహించాలని సభ్యత నెరిగిన ఏ రాజకీయవేత్తా అనుకోడానికైనా వీలేదు. ఈమనుష్య కాదు. మార్న్ ప్రపంచ వ్యవస్థ పాతవ్యవస్థకు సరిగా సకలుమాత్రమే అయినట్లయితే, వర్ణజాతులపై శ్వేతజాతుల అధికారం యథాప్రకారం సాగేట్లయితే, అట్టి పరిష్కార విధానానికి ప్రపంచం సమ్మతించదు. ఒక జాతిపై మరొకజాతి అధికారం చెలాయించి దోపిడీ విధానాన్ని సాగించకుండా చేయడమే మనకు కావలసింది. అదే స్వాతంత్ర్యం.

భారత స్వాతంత్ర్య సమస్యను ప్రధాన సమస్యగా పరిగణించాలి. ఈ విషయంలో మనం వాక్యకంఠంతో నినాదం చేయడం అవసరం. భావిప్రపంచ శాంతి సౌధాన్ని వాస్తవమైన స్వాతంత్ర్యం పైనే నిర్మించబోతున్నట్లయితే, బానిసజాతులస్వాతంత్ర్య సమస్యను కుంటు పరిష్కరించాలి. మన దేశ స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికి బ్రిటను ఎవరితోనూ యుద్ధం చేయవలసిన పనిలేదు. ప్రతి స్వతంత్రరాజ్యమూ తమకు నిజమైన స్నేహరాజ్యమేనని బ్రిటిషువారు సమనించాలి. బ్రిటన్ తన మనోగతభావాలను మార్చుకొని, ఒక నిర్ణయానికి వస్తే నాలు.

మనదేశ స్వాతంత్ర్యం సిద్ధించడానికి బ్రిటిషువారి మనస్తత్వంలో స్వల్పమాత్రమైన విప్లవాత్మక మార్పువచ్చినా బాబు!

జర్మనీతో యుద్ధానికి దిగడానికి కాంగ్రెసు ఒప్పుకోలేదని చెప్పడం కేవలం దుష్ప్రచారమే అనిపించుకుపోటుంది.

ఇంగ్లండు స్వతంత్రంగానూ, భారతదేశం దాస్యదేశంగానూ వుండేపక్షంలో మనం జర్మనీతో యుద్ధానికి దిగినందువల్ల ఉపయోగమేమున్నది? మనదేశ స్వాతంత్ర్యాన్ని మనం ముందు సాధించాలి. ఆ తర్వాత పౌరస్వాతంత్ర్య స్థాపనకు అవసరమైన చట్టాలను ఏర్పాటు చేసుకోవచ్చు. నాయకుల స్వాతంత్ర్యాన్ని మనం యీ కారణం చేతనే కోరుకున్నాము. భారతస్వాతంత్ర్యం కోసం మన భేదాభిప్రాయాలన్నిటిని కట్టిపెట్టాలి. పౌర స్వాతంత్ర్యాన్ని సంకుచిత దృక్పథంతో ఇండియారక్షణ చిట్టానికి, అడ్డిసెన్సులకూ, వాటి నిబంధనలకూ ముడిపెట్టకూడదు. ఈ యుద్ధం మన స్వాతంత్ర్యం కోసమే జరుగుతున్న యుద్ధమని ఇప్పుడు ప్రకటించినా, ఎంతత్రాగానికైనా, ఎంతటి వ్యక్తి స్వాతంత్ర్యాపహరణకైనా మనం సిద్ధమే. హృదయ పూర్వకంగా యుద్ధరంగంలోకి దూకి పోరాడుదాము. రాష్ట్రీయ, వ్యక్తిగత మతభేదాభిప్రాయాలను కట్టిపెట్టి భారతదేశస్వాతంత

గవర్నమెంటు ఆఫ్ ఇండియా

కంట్రోల్ ఆర్డర్లు

ప్రజలకును, వ్యాపారస్థులకును కంట్రోలు వుత్తరువుల వివరములు తెలియగలందులకై వాటిప్రయోజనము నపేక్షించి ఇండియాప్రభుత్వము ఈ వుత్తరవులను సంగ్రహముగా పత్రికా ప్రకటనలరూపముగానూ, అత్యర్థరయితులు మెంటులరూపముగానూ ప్రకటించినది. కంట్రోలువుత్తరవులయొక్కయు, వట్టములయొక్కయు ధరల పట్టికలయొక్కయు పూర్తి పాఠములు గల ప్రచురణలు కావలసినవారు 'మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్, సివిల్ లైన్స్, ఢిల్లీ' అని వ్రాసి తెప్పించుకొనవచ్చును. లేదా, ప్రభుత్వప్రచురణలు అమ్ముటకు అనుమతిగల ఏజంటులవద్ద పొందవచ్చును.

గమనిక: ఈ ప్రచురణలకొరకు దయచేసి ఇండస్ట్రియల్ అండ్ సివిల్ సప్లయిస్ కాంటాక్టు ప్రయత్నము.

ఇండస్ట్రియల్ అండ్ సివిల్ సప్లయిస్ న్యూఢిల్లీ శాఖవారి ప్రకటన.

AAA 177

CONTROL

ఈ వుత్తరవులలో ముఖ్యమైనవి, వాటివివరము ఈ క్రింద తెల్పబడెను

	వాటి టికటికి
1. కారికోళ్ళ కంట్రోలువుత్తరువు, 1944	0-1-0
2. (i) దొంగనిల్వల, దొంగలాభాల నిరోధక చట్టము, 1943 (ఆర్డినెన్స్ నెం. XXXV ఆఫ్ 1943)	0-1-0
(ii) దొంగనిల్వల, దొంగలాభాల నిరోధక (సవరణ) చట్టము, 1944	0-1-0
(iii) దొంగనిల్వల, దొంగలాభాల నిరోధక (రెండవసవరణ) చట్టము, 1944 (ఆర్డినెన్స్ నెం. LIII ఆఫ్ 1944)	0-1-0
(iv) ప్రజల వాడకపు వస్తువుల (వంటిటి కంట్రోలు) వుత్తరువు, 1944	0-2-0
3. (i) కాగితం కంట్రోలు (ఎగుమతి) ఉత్తరువు 1944	0-1-0
(ii) కాగితంకంట్రోలు (వంటిటి) ఉత్తరువు, 1944	0-1-0
(iii) కాగితంధరల కంట్రోలువుత్తరువు 1944	0-1-0
(iv) కాగితం కంట్రోలు (అట్టల ధరలు) ఉత్తరువు, 1944	0-1-0
(v) కాగితం (దిగుమతి అయిన కాగితం ధరలు) కంట్రోలు ఉత్తరువు, 1944	0-1-0
(vi) ది న్యూస్‌ప్రింట్ కంట్రోలు వుత్తరువు, 1941	0-1-0
4. (i) నూనెల కంట్రోలు ఉత్తరువు, 1943 (సవరించబడి)	0-2-0
(ii) 1943 కంట్రోలు ఉత్తరువునుబట్టి గరిష్టధరలను నిర్ణయించిన పట్టిక (సవరింపబడినది)	0-6-0
5. (i) టెక్స్‌టైల్ కంట్రోలు ఉత్తరువు, 1943*	
(ii) వస్త్ర, జడలు, దారము వాటి గరిష్టధరలను నిర్ణయిస్తూ 1943 డిసెంబరు 31-వ తేదీన నెం. 34-టెక్స్-వి(15)-2/43 క్రింద టెక్స్‌టైల్ కమిషనరు జారీ చేసిన నోటిఫికేషన్	4-0-0

* స్టాకులేదు. ఇండస్ట్రియల్ అండ్ సివిల్ సప్లయిస్ కాంటాక్టు ప్రచురించిన మాస్టర్ లిస్టు ఆఫ్ కంట్రోల్ ఆర్డర్స్ యొక్క 1-వ వాల్యూమునుగా ఇదివుత్పత్తి అగుచున్నది.

బిలహారీ పైమంధార్లు

చెన్నిస్ వజ్రములు

ఉన్నతమైన తయారీలు.

యస్ వెంకట్రస్:

చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,

పెద్దబజారు, తిరుచినాపల్లి.

ధాన్యం యంత్రము

ప్రతిదినము ధాన్యం బ 16లు 8కంలలో ఇద్దరు మనుష్యులు ముడి బియ్యంగా తయారు చేయవచ్చును కావలసినవారు రు 100 లు అడ్వాన్సు పంపినట్లయితే, 15 రోజుల్లో తయారుచేసి యివ్వబడును.

రాళ్లతోడు చేరి రు. 250 రాళ్లలేకుండా రు. 200.

శ్రీ కృష్ణాశ్రమము,

హరిజన ఇండస్ట్రియల్ స్కూలు, గుంటూరు.

దేశోద్ధారక వర్ధంతి

రాష్ట్రమంతటా స్మారకసభలు

ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి కారకులు శ్రీనాగేశ్వరరావు పంతులుగారు

గుంటూరు, ఏప్రిలు 12: దేశోద్ధారక శ్రీ కొండా వెంకటప్పయ్యగారి అధ్యక్షతన నిన్న యిక్కడ దేశోద్ధారక, విశ్వధారక, కళాప్రపూర్ణ శ్రీకాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి వర్ధంతి జరిగింది. వెంకటప్పయ్యపంతులుగారు, నాగేశ్వరరావుగారితో తమకు 1887 లో పరిచయం కలిగినది మొదలూ వారిని గురించి తెలిసిన విశేషాలు చెప్పారు. నాగేశ్వరరావుగారూ, వెంకటప్పయ్యగారు డాక్టర్ మిల్లర్ గారి ఆజ్ఞవల్ల తంబు కెట్టిపిఫిలో (ప్రస్తుతం ఆంధ్రపత్రికా కార్యాలయం వున్నచోటు) విద్యార్థి వసతిగృహం ఏర్పాటు చేసిన సమయం నుండి పరిచయం గలిగి, సుబ్బారావుగారితో నాగేశ్వరరావుగారు సరిసమానమూ, వారి విశ్వాసమూ గూర్చి నాలాగేసేవు చెప్పారు. దేశోద్ధారకులకు స్వాతంత్ర్య ఆకాంక్ష రెండుగాల సుబ్బారావుగారివల్ల సంప్రాప్తమైంది అన్నారు. అమ్మతారాజనం, ఆంధ్రపత్రికల స్థాపనలను గురించి నాగేశ్వరరావుగారు సుబ్బారావుగారు కలిసి నడిపారని చెప్పారు. జాతీయభావములను ఆంధ్రదేశంలో ప్రజ్వలింపచేసినవారు, ఆంధ్రవాఙ్మయానికి కళలకూ మూతినోళ్లేజాన్నికలగజేసినవారు శ్రీనాగేశ్వరరావుగారు అని నొక్కి చెప్పారు. ఆంధ్రోదయం సర్వతోముఖంగా, పురోభివృద్ధిగా నాందటాన్కి నాగేశ్వరరావుగారు కారణులన్నారు. నాగేశ్వరరావుగారి దానాలను పొందినవారు, కాని సంస్థకానీ ఆంధ్రదేశం లో లేదన్. అందువల్లనే మహాత్మా గాంధీగారు, యంగ్ ఇండియాలో నాగేశ్వరరావుగారి పొగడుతూ వ్రాశారని, చెప్పారు. వర్ధంతినాడు ఆంధ్రులందరూ వారిని స్మరించి వారు ఏ ఉద్దేశాలకు తమజీవితాన్ని అర్పించారో ఆ ఉద్దేశాలను సఫలీకృతం చేయాలని కోరారు.

శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు నాగేశ్వరరావుగారి పాండిత్యాన్ని వర్ణించారు. ఆంధ్రులలో సంస్కృతంతో, తెలుగులో పంతులుగారికి అసమానమైన పాండిత్యం ఉన్నదనీ, అందువల్లనే వారు ఆంధ్ర వాఙ్మయానికి విశేష సేవచేశారని చెప్పారు.

శ్రీ చల్లా జగన్నాథంగారు ఆంధ్రపత్రిక స్థాపనవల్ల జాతీయోద్యమం, జాతీయ భావాలూ ప్రజల్లో ప్రజ్వరిల్లినవన్నారు.

శ్రీ వానిలాల్ గోపాల కృష్ణయ్యగారు, నాగేశ్వరరావుగారు రాజకీయ రంగంలో మెలిగిన రంగమే ఆంధ్రోదయానికి వారు, పట్టుగొమ్మ అయిన సంగతి ప్రస్తావించారు. శ్రీ శ. శివశంకర శాస్త్రిగారు, నాగేశ్వరరావుగారి ఈశ్వరారాధన పరాయణత్వాన్ని పేర్కొన్నారు. శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు నాగేశ్వరరావుగారి జీవిత విశేషాలను గూర్చి చెప్పారు. నాగేశ్వరరావుగారి జీవిత విశేషాలు ఆంధ్రులందరూ గ్రహించి, తమ జీవితాలను ప్రజాసేవకై అర్పించాలని శ్రీ జంధ్యాల పాపయ్య పంతులుగారు హెచ్చరించి ఉపసంహారం చేశారు.

బెజవాడ

బెజవాడ, ఏప్రిల్ 12: దేశోద్ధారక జయంతి డా॥ ఘంటసాల సీతారామశర్మగారి అధ్యక్షతన నిన్న జరిగింది. నాగి శెట్టి శివరామకృష్ణయ్యగారు స్వర్గీయ పద్యాలను చదివారు. అధ్యక్షులు ఉపన్యసిస్తూ 1921 నుంచీ తాము నాగేశ్వరరావుగారిని ఎరుపడుము అనీ, వారు పూర్వ సంప్రదాయపు వేషధారే ఒకప్పటి పాషండులు మతి ఒకప్పటి హరిజనసంఘాలను పాషిస్తూండేవారు, వారికి అన్నిటియందూ సమానప్రేమే గాని హెచ్చుతగ్గులు లేవనీ చెప్పారు. నవీనప్రాణప్రదమైన ఆంధ్రలోకాన్ని ఆంధ్రపత్రిక ఆనేజ్యోతిని పెట్టి మేల్కొల్పి తేజస్సు ఇచ్చినవన్నారు.

డా॥ ఆచంట లక్ష్మీపతిగారు తమ మిత్రులయిన నాగేశ్వరరావు పంతులు గారిని గురించి మాట్లాడుతూ, దేశాభిమానం అంటే ఏమిటో తెలియని రోజుల్లో దేశాభిమానం బట్టిన అసీమ పరిపూర్ణమైన మహాపురుషుడు శ్రీనాగేశ్వరరావు గారు అన్నారు. నాగేశ్వరరావుగారి పట్టుదలలు జరిపి తీర్మానాలుచేసుకొనే పద్ధతి పోయి, ఆంధ్రదేశమే నాగేశ్వరరావు, నాగేశ్వరరావే ఆంధ్రదేశం అనే దశలో వుండేవారని పాటిబండ్ల అప్పారావుగారు చెప్పారు.

ఆంధ్రదేశం అంటే ఊరికు మాత్రమే అంటే తోచుట్లలో పంతులుగారు గుంటూరు వచ్చి మనకు కర్తృత్వం నిలుపుకొనే మార్గాన్ని కూలంకషంగా అప్పారావు గారు అన్నారు. ఆంధ్రపత్రిక అనే పేరు తన్ని ఆంధ్రులందు ఉద్భవ సంధాన్నలేకపోతే కలుగుతాయని మహా పదార్థాన్ని మనకు ప్రసాదించినవారు నాగేశ్వరరావుగారు ఆంధ్రపత్రికలో మన ఆంధ్రుల ఔన్నత్యాన్ని కనబరుచుచు మన ఆంధ్రుల ఔన్నత్యాన్ని చాటేది ఒక్క ఆంధ్రపత్రికే. పంతులుగారు మహా మేధావి అని చెప్పారు.

నాగేశ్వరరావుగారి దయవల్లనే తాను ఇంతదాకా రాగలిగానని, ఇంకెంతో చాలా మందికి వారు విద్యనిచ్చారనీ మల్లాది చంద్రశేఖర రావుగారన్నారు. నాగేశ్వరరావుగారి దేశసేవకు వారి హృదయ విశాలత మూలమనీ, సామాన్య ప్రజల జీవితాన్ని వాళ్ల కష్టసుఖాలనూ పంతులుగారు సానుభూతితో అర్థంచేసుకొనే వారనీ ఆకట్టాలను నివారించడానికి రెండు శక్తినీ నానాన్నీ వినియోగించేవారనీ, అందువల్లనే వారు ప్రజాసామాన్యం శ్రద్ధ ప్రేమలను చూరగొన్నారనీ శ్రీ కరిభట్ల సత్యనారాయణగారు చెప్పారు. అధ్యక్షులు నాగేశ్వరరావుగారి దాస్యత్వాన్నీ, వారి విశ్వమానవ ప్రేమనూ కొనియాడారు. గోపరాజు రమణారావు పంతులుగారి పేరుతో జర్నలిజంలో గెలుపొందినవారికి బహుమతుల ఏర్పాటు చేయించాలని కోరారు. శ్రీ శివరామకృష్ణయ్యగారి అభినందనాలతో సభ ముగిసింది.

శికింద్రాబాద్

సికందరాబాదు, ఏప్రిల్ 12. దేశోద్ధారక జయంతి నిన్న స్థానిక సాహిత్య సంస్థల యాజమాన్యాన జరిగింది. శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీమల్లెల శ్రీరామమూర్తిగారు, నాగేశ్వరరావుగారు యుగపురుషులన్నారు దేశాన్ని ఒకరంగం ముందుకు నడిపించారు ఆంధ్రదేశంలో అన్ని రంగాలలోనూ వారు అవార్యమైన కృషిచేశారు దాసకర్ణులు, చివరకు కృతార్థత్వంలో రెండుసార్లు దేశస్వాతంత్ర్యం కోసం కారాగారవాసం చేశారు నాగేశ్వరరావుగారి జీవితచరిత్ర వ్రాయించి వారసాలల్లో యువకులకు బోధించి పిన్నవారిని అలాంటి ఉత్తమ పౌరులుగా తయారు చేయాలి సదా వారిని స్మరించడం ఆంధ్రుల కర్తవ్యం. వారు అనుష్ఠించిన మార్గాన ఆంధ్రులు వర్తించి దేశస్వాతంత్ర్యానికి ఆంధ్రదేశాభివృద్ధికి కృషి చేయాలని శ్రీ రామమూర్తిగారు ఉపన్యసించారు. అ. దత్తాత్రేయశర్మ, పిల్లలమర్రి హనుమంతరావు, సన్నిధానం శ్రీధరశర్మ, పిసపాటి కృష్ణమూర్తి, వెల్లంకి వెంకట రమణయ్య, రాపు వేంద్ర రావుగార్లు ఉపన్యసించారు.

భీమవరం

భీమవరం, ఏప్రిల్ 12 దేశోద్ధారక వర్ధంతి నిన్న ఆంధ్రాభ్యుదయ రచయితల సంఘం, విజ్ఞానసమితి ఆధ్వర్యాన శ్రీ జి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరిగింది డాక్టర్ కొండేపూడి వెంకట చలపతిరావు గారు పంతులుగారితో తమకుగల స్వానుభవ విశేషాలను సభ్యులకు వివరించారు శ్రీ రాయప్రోలు లచ్చన్న, శ్రీ నిండులు కనకరావు మొదలయినవారు ఉపన్యసించారు.

నెల్లూరు

నెల్లూరు, ఏప్రిల్ 11 నెల్లూరు విజ్ఞాన సమితివారి యాజమాన్యాన కాశీనాథుని నాగేశ్వరరాయ వర్ధంతి ఇవాళ శ్రీ ముంగమూరి వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ గుజ్జా సుబ్రహ్మణ్యంగారు రచించిన శ్రీ నాగేశ్వర స్మృతి పద్యాలను మానవరామ శర్మగారు చదివారు. శ్రీజొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తిగారు ఉపన్యసిస్తూ నాగేశ్వరరావు గారి శిలావిగ్రహాన్ని ఆంధ్రదేశంలో స్థాపించడానికి ఆంధ్రులందరూ సహాయపడి డబ్బుపోగు చేస్తారని నమ్ముకున్నానన్నారు. శ్రీ సుబ్బం సుబ్రహ్మణ్యంగారు ఉపన్యసిస్తూ, నాగేశ్వరరావుగారి గ్రంథాలను గురించి, వారు రాజకీయాల్లో చేసిన మహాకార్యక్రమమైన సేవను గురించి చెప్పారు. శ్రీవజ్ల వెంకటనారాయణగారు నాగేశ్వరరావుగారి జీవిత విశేషాలను గూర్చి ఉపన్యసించారు. దేశోద్ధారకుని శిలావిగ్రహ ప్రతిష్ఠను గురించి సూచనను బలపరుస్తూ సభాధ్యక్షులు ఉపసంహారం చెప్పారు.

వీరులపాడు

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా వీరులపాడు గ్రామ అభ్యుదయ రచయితల సంఘం యాజమాన్యాన దేశోద్ధారక వర్ధంతి ఈ 11 న జరిగింది. తిలక పూజకి నాగభూషణంగారు సభకు అధ్యక్షత వహించారు. ఆకెళ్ల గోపాలకృష్ణ శర్మ, చావరామలింగయ్యగార్లు ఉపన్యసించారు.

కాకినాడ

కాకినాడ, ఏప్రిలు 12: కాకినాడ అభ్యుదయ రచయితల సంఘ యాజమాన్యన శ్రీ దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి వర్ధంతి నిన్న సాయంకాలము విద్యార్థినీ సమాజభవనములో శ్రీ ఎం. వి. బి. కె. రంగాచార్యులుగారి అధ్యక్షతన జరిగినది.

శ్రీ కొమాండూరి శేషకోటాచారి, అత్తిలి సూర్యనారాయణ, కోటమర్తి నిరవధిపతి రావు, శ్రీమతి వేమగుంటి సాహాయమ్మగార్లు ఉపన్యసించారు.

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్ర సాహిత్యానికీ, వాఙ్మయానికీ చేసినసేవ, ఆయన స్వయసహకారసమర్థత, ధనమును బీదలకే వినియోగించి ఆంధ్రదేశములో వివిధ దాన ధర్మములు సాగించి ఎందరో విద్యార్థులను, బీదలను గ్రంథాలయములను పోషించి సహాయపడిన సంగతులు ఉపన్యాసకులు శ్లాఘించారు. పంతులుగారు ప్రాంతీయ కూళి మానంతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి విశేషంగా సహాయము చేయడమే కాక జాతీయ అభివృద్ధిని కూడ వృద్ధిలో నందుకొని నిర్మాణకార్యక్రమానికి అందరు ముఖ్యంగా హరిజనసేవక సంఘానికి పిండి ప్రచారసంఘానికి విశేషముగా సహాయము చేశారనీ, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ సభ్యులు తెలుకొన్న స్థానసమీప (బెజవాడలో) నాగేశ్వర నిలయమని పంతులుగారి పాత్రరచిత్రాన్నుగ పేరు పెట్టి అందులో కార్యాలయము నడుపుచున్నారనీ వక్తలు చెప్పారు.

లక్ష్మీకాంతంహత్యకేసు

కమలనాథన్ క్రాసుపరీక్ష

మద్రాసు, ఏప్రిల్ 16: లక్ష్మీకాంతం హత్యకేసు విచారణలో న్యాయమూర్తిగారి సమక్షాన ప్రతిక్యూషను సాక్షి కమలనాథన్, ముస్లీగారి క్రాసు పరీక్షలో ఇల్లా చెప్పాడు:

వాల్టాక్స్ థియేటరు మేనేజరుగా నేను జరిపిన సంభాషణ (జరుగుతుందని ప్రతిపక్షోర్టులో చెప్పింది) నా సమక్షంలో ఏమీ జరగలేదు జరిగినదనటం వాస్తవంకాదు తెమలపాకులు, ఉప్పుతో ప్రయాణాలు ఆపి తీసుకోవటం నా ఎదురుగా జరగలేదు నేను లక్ష్మీకాంతంతో ఉన్నంతకాలమూ శినమా, లక్ష్మీకాంతమూ స్నేహభావంతోనే ఉండేవారు శినన్‌ను చాలా గండ్లుగా నేను ఎరుగుదు. రాజబాదర్‌ను చూశానుగాని ఎప్పుడూ పలుకరించలేదు. అతనికి మాంసపు కొట్టు ఉందనిమాత్రం విన్నా అతి నేరులంబండో తెలియదు శ్రీ. ప్రా 154 సెక్షనుక్రింద నేనిచ్చిన వాఙ్మూలంలో రాజబాదర్, నాగలింగం బావమరది అని చెప్పా అప్పుడు అల్లా అని విన్నా కాకపోతే కాకపోవచ్చు అతను క్రైస్తవుడనీ, ఇతను హిందువనీ నేకెరుగను. రాజబాదర్‌కు రెడ్‌హిల్సులో పని అని మాత్రం తెలియదు. లక్ష్మీకాంతానికి నాగలింగం పాలుపట్టియ చేసేవాడు. నాగలింగం, శినన్ వాల్టాక్సు థియేటరులోంచి ఎందుకు వస్తున్నారో నేను చూచి నప్పుడు అతనలేదు అక్కడ, వాళ్లను నేను చూశాననటం నేను సృష్టించిన కథ అనటం సరికాదు నేను సత్రికోద్యోగం కోసం వెళ్లినప్పుడు వాళ్లు కనిపించారు భాగవతరు ఇంటికి సారంగపాణివీధికి నేను వెళ్లినపుడు నాయుడు అక్కడ ఉన్నాడు. శినన్ వచ్చాడని ఇది వరకు చెప్పినమాట నిజం. నన్ను వాళ్లిద్దరూ కొన్ని ప్రశ్నలు అడిగారు శినన్ వచ్చాడు నాయుడు నిన్న రావలసింది భవాళి వచ్చాడేం అని అడగటం అతను పనిఉన్నదని చెప్పటం మినహా నేను వేరే భీమా తెలుసుకోలేదు. వడివేలు న్యాయవాది శ్రీ వి టి రంగస్వామి అయ్యంగారి క్రాసుపరీక్షలో సాక్షి ఇల్లా చెప్పాడు—వాల్టాక్సు థియేటరు అరోడ్డుకు మన్యన ఉండో చివర ఉంటాడు నాకు తెలియదు హైనాబజారు రోడ్డుకు దగ్గర ఉంది. అది సమృద్ధమైన ప్రదేశం దానికొక పక్కన కాఫీహోటలు మరో ప్రక్కన కమ్మరదుకాణాలు ఉన్నాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటలకు మరీ సమృద్ధంగా ఉంటాయో లేవో నేను చెప్పలేను., 7 వ తేదీకి పూర్వం ఒకటి రెండుసార్లు అక్కడికెళ్లా ఈరోజుల్లో అన్నిచోటలూ సాయంత్రంపూట సమృద్ధంగానే ఉంటున్నాయి.

వాల్టాక్సురోడ్డు యెప్పుడూ సమృద్ధమైన రోడ్డే ఆరోడ్డున జనం తిరుగుతూనే ఉంటారు వాల్టాక్సు థియేటరుకు దూరంగా హోటలు ఉన్నకో లేదో నాకు తెలియదు, హోటలు ద్వారందగ్గిరే చూశాను. యెదురు ప్లాట్‌ఫారం దగ్గిర చూడలేదు. హైనాబజారురోడ్డు జంక్షను థియేటరుకు పక్క ఫర్లాంగు దూరం ఉంటుంది ఆ జంక్షనుకు నేను పోలేదు. సెంట్రల్ స్టేషను దారిన నేను పోయాను థియేటరుద్వారం దగ్గర వడివేలు ఏ ఐ డి ఆర్మ్యుగారు పంచారు చాలామంది బయటపడుతున్నారు.

వడివేలు థియేటరులోకి రాలేదని స్పష్టంగా చెప్పగలరు. శ్రీ ప్రా 164 సెక్షను క్రింద మేజస్ట్రేటు ఎదుట నేను వాఙ్మూలం ఇచ్చాను అందులో మూర్‌మార్కెట్టు కోళ్లమార్కెట్టు దగ్గిర ముద్దాయిలు కనిపించారని చెప్పలేదు. అడగను అడిగిఉంటే చెప్పివాణ్ణే. నాకు తెల్సింది చెప్పమన్నారు. నాకు జ్ఞాపకం ఉన్నది చెప్పాను. కొన్ని ప్రశ్నలు అడిగారు సమాధానమిచ్చాను. ఈ ప్రశ్న అడగలేదు. నేను చెప్పలేదు. నవంబరు 12 వ తేదీన పోలీసులతో గూడా నా సాయంకాలము విద్యార్థినీ సమాజభవనములో శ్రీ ఎం. వి. బి. కె. రంగాచార్యులుగారి అధ్యక్షతన జరిగినది.

శ్రీ కొమాండూరి శేషకోటాచారి, అత్తిలి సూర్యనారాయణ, కోటమర్తి నిరవధిపతి రావు, శ్రీమతి వేమగుంటి సాహాయమ్మగార్లు ఉపన్యసించారు.

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్ర సాహిత్యానికీ, వాఙ్మయానికీ చేసినసేవ, ఆయన స్వయసహకారసమర్థత, ధనమును బీదలకే వినియోగించి ఆంధ్రదేశములో వివిధ దాన ధర్మములు సాగించి ఎందరో విద్యార్థులను, బీదలను గ్రంథాలయములను పోషించి సహాయపడిన సంగతులు ఉపన్యాసకులు శ్లాఘించారు. పంతులుగారు ప్రాంతీయ కూళి మానంతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి విశేషంగా సహాయము చేయడమే కాక జాతీయ అభివృద్ధిని కూడ వృద్ధిలో నందుకొని నిర్మాణకార్యక్రమానికి అందరు ముఖ్యంగా హరిజనసేవక సంఘానికి పిండి ప్రచారసంఘానికి విశేషముగా సహాయము చేశారనీ, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ సభ్యులు తెలుకొన్న స్థానసమీప (బెజవాడలో) నాగేశ్వర నిలయమని పంతులుగారి పాత్రరచిత్రాన్నుగ పేరు పెట్టి అందులో కార్యాలయము నడుపుచున్నారనీ వక్తలు చెప్పారు.

రష్యాతో పోలెండుకు మైత్రి అవసరం

లండన్, ఏప్రిలు 15 లండన్‌లో నున్న పోలెండు ప్రభుత్వమునకు ఇక నర్లో ప్రధానమంత్రిగా పనిచేసి యుండిన స్టానిస్లామికోలా సర్కుగారు పోలెండు విషయంలో మూడు పెద్ద రాష్ట్రాల నాయకులు క్రిమియాలో సమావేశమై చేసిన నిర్ణయం నేను ఆమోదించి మన్నాని చెప్పాడు.

రష్యాతో స్థిరమైన మైత్రి ఏర్పరచుకొనవలసే పోలెండుకు క్షేమకరము ఈ మైత్రిని ఆధారంగా చేసికొని మిత్రరాజ్యాలన్నింటితో స్నేహమేర్పరచుకోవలెను

పోలెండులోని ప్రముఖులైన ప్రజానాయకులను సమావేశపరచి ప్రజాప్రతినిధి వర్గం కల జాతీయ ప్రభుత్వ వర్గమును ఏర్పాటు చేయవలెనని క్రిమియాలో నిర్ణయింపబడెను ఆ నిర్ణయమును నేను కూడా ఆమోదిస్తున్నాను.

యం యస్. యం యస్. ఐ రైల్వేలను కలిపే నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 రైల్వేల కేంద్ర సలహా సంఘ సభ యీ దినం యిక్కడ జరిగెను. యస్టాండర్డు మీటరు తరగతి ఇంటర్ తరగతి రెండో తరగతి అని మూడు రకాల తరగతులే ఉండాలనీ యీ తరగతుల టికట్లరేట్లు ప్రస్తుతం ఉన్నవే మూడు తరగతులు ఉండే లాగునే అప్పటి ధరలు అనుసరించి నిర్ణయించాలనీ కాన్సిలువారు ఆమోదించారు. అవకాశమైతే యీ తరగతులలో సమీతోష్ణపు ఏర్పాట్లుకూడా యుండును

యం. యస్ యం రైల్వేను యస్. ఐ రైల్వేలను ఏకముగా కలిపే సూత్రము కూడా ఆమోదింపబడెను. (అ ప్రె)

గాంధిజీ ప్రసంగం

1 వ పేజీ తరువాయి

లభిస్తే రాజకీయ స్వాతంత్ర్యం చేకూరడం చాలా సులభం

నాతో ఏకీభవించక కాంగ్రెసధ్యక్షులు ప్రవేశించాలనే వారికూడా నేను సవినయంగా విజ్ఞప్తి చేసింది ఈ సత్యాగ్రహమే. డాక్టర్ ఖాన్ సాహెబ్ ఖాన్, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నేను కలసి దోస్తీగా ఉంటూనే మీ లెక్కలు ఎవరికి తోచినట్లు వారు చేయాలనే నే పనేది. నా కెవరూ శత్రువులు లేరు ఇంగ్లీషు వారు అసలేకారు ఇంగ్లీషు అధికారులున్నూ ఇట్లా అన్నంత మాత్రాన నేను వారిని అనుసరించాలనే కాదు నాదారి నాదే భారతదేశం మీద అధికారం వెలయించాలని అధికారుల ఉద్దేశం దేశాన్ని సేవించాలని నా ఉద్దేశం అధికారం లక్ష్యం అధికారమే నా లక్ష్యం నేవ ఆసేవ కూడా భగవంతుని పేరిట్లనే భగవంతుడు నా అంతే ఉన్నాడని నా నమ్మకం నన్ను ప్రపంచం అంతా ఒక్కటై నాకు ఎదురయితేనా నేను చలించనీ భగవంతుడు నా అంతరంగా నాకేం భయం?"

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు ఇవ్వాళ పరిహార్థరాష్ట్రానికి బయలుదేరి వస్తారు

నోటీసు

బాపట్ల సబ్‌కోర్టులో

A S. No 276/44

అప్పీలెంట్ — చేబ్రోలు సుబ్బారావుగారు.

రెస్పాండెంట్సు — 1 జీనుపకొండ భోజేసు మూర్తి వగయిరా.

1-వ రెస్పాండెంటుగారు కొండూరు భాగవతుల గారికి

అప్పీలెంట్లు బాపట్ల సబ్‌కోర్టులో యీ రెండవదూ ఒంగోలు డిస్ట్రిక్టుకోర్టు వారు O. S. 148/43 తుది యిచ్చిన తీర్పు పయిన అప్పీలుచేయగా మీకు నోటీసు ఇచ్చేదేమంటే 18-4-45 న వాయిదా అయి యున్నది కనుక నాయిదా వారికి మీరు కోర్టుకు హాజరై కేసును తెలుసుకోగలరు మీ పరోక్షమందు అప్పీలు తీర్మానించబడును.

ఎం. కాళిదాసు,

అప్పీలెంట్సు తరపున అడ్వొకేటు

ప్రకటన

ఇందుమూలమున తెలియపరచునది

దేనగా, 23-3-45 నేదీనల ఆంధ్రపత్రిక 3 వ పేజీలో ప్రకటన కొండిర పిపురుపల్లిలో యున్న సత్యనారాయణ రైస్ అండ్ గ్రానుకుర్లు మిల్లుపాక్టరీ తమ రణతో పరిశీలించగా వేలం 19-4-45 నేదీన వేయబడునని అర్బిట్రేటరు గారితో సహా శ్రీ గొల్లపూడి రామమూర్తిపంతులు గారు ప్రకటన చేయుచున్నారు

వేలం వేయించుటకు గొల్లపూడి రామమూర్తిపంతులుగారికి షేరుహోల్డర్లు అధికారం యిచ్చియుండకలేదు. షేర్‌హోల్డర్లకైన మాబోట్లకు వేలంసంబంధ మేమియూ తెలియదు. ఆ సంవత్సరములందు మిల్లు ఎబాలిషుచేసి మిల్లు వేలం వేయించవలయును, తరువాత తరవుగా కెడు, షేరుహోల్డర్లు, సమధాపడి మిల్లు పద్ధతులకు విరుద్ధం లేకుండా నడిపించుటకు, వృద్ధిచేయుటకు తీర్మానములు చేస్తూ వర్కింగు జరిగిస్తూ యుండగా, షేరుహోల్డర్ల అనుమతి పుచ్చుకోకుండా బాధ్యతే శ్రీరామమూర్తి పంతులుగారు, కమకు లేదని తెలియపర్చుకూ, శ్రీ పంతులుగారు వేలం వేయించుటకు దెట్టి అవకరం లేనకో తెలియదు వారు వేయించేటి వేలంపాటలో షేరుహోల్డర్లు అంగీకరింపరు. వేలంపాటల్లో పాల్గొనుటకు షేరుహోల్డర్లు బాధ్యులు కారని, కొనేవారికి దెట్టి హక్కులు సిద్ధించవని నిర్ణయించి ఇందుమూలంగా తెలియపర్చుచున్నది.

తేదీ 6-4-45 లోలు } గుళ్ల చంద్రయ్య,

షేరుహోల్డరు

పాలమూరు పిస్టు, చీపురుపల్లి తాలూకా.

దీర్ఘాయువు..

కోహినూర్ కుట్టుదారాలు, గారిపటం, పప్పదారం ట్వయినులు చాలాకాలము వనిచేయుచు అవి యిండియాలో అధునికమైన మెషినులపై తయారుచేయబడి తృప్తిగా వనిచేయునట్లు విశ్వసింపదగియున్నవి.

Kohinoor

SEWING THREADS & TWINES

Enquiries to -

NAHALCHAND LALOOCHAND

Baria Building, - - - Pydhonie, BOMBAY

Sadar Bazar, Delhi, Bazar Bikanarian, Amritsar, Buranpuri Bhagol, Surat

Distributors for Mysore State -

Himatlal Laxmichand & Co, Kumbhar Peth Bangalore

NIP27

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!



..."సిజర్స్ సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవారందరికి అని సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్స్" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 4 అణాలు

ఖరీదైన స్థానికముగానూ, రాష్ట్రీయముగానూ వున్న అమలులున్నచోట అవసరమున్న.

WILLS'S
SCISSORS CIGARETTES

S/148

"హెూ" డైరీలు, యెంగేజిమెంటు

స్యాడ్లు కలిగిన వారందరికి ముఖ్యమైన ప్రకటన

మేము, మద్రాసు, యునైటెడ్ యిండియా ఫైర్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారితో యేర్పాటు చేసికొన్న ఒక ప్రత్యేక స్కీము ప్రకారము, రు 1/- కొద్ది ప్రీమియముతో, మా డైరీలు, యెంగేజిమెంటు ప్యాడ్లు కలిగియున్న వారందరు బస్సు, రైలుయిను, ట్రాములో ప్రయాణము చేయుచున్నప్పుడు ప్రమాదముల భీమా రక్షణము పొందగలరు. వివరములకుగాను, మా డైరీలు, యెంగేజిమెంటు ప్యాడ్లకు అంటించి యున్న కాపనలను చూడుడు.

సుఖమయిన నిద్ర!

స్టానిస్ట్రీట్ గ్రీపిన్

బిడ్డల కడుపులోని జబ్బులకు

ప్రకటించినది స్మిత్ స్ట్రానిస్ట్రీట్.

కలకత్తా బొంబాయి మద్రాసు కరాచి లక్నో అమృతసర్

SSK 106

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T. Madras.

గుంటూరు బాంబుకేసు

ఒకటో ముద్దాయికి ఆరున్న వత్సరాల శిక్ష

గుంటూరు ఏప్రిల్ 13 : గుంటూరు జిల్లా అసిస్టంటు సెషన్సుజడ్జి అనీరజా పాటేగారు గుంటూరు బాంబుకేసులో తీర్పు చెప్పినారు.

ఒకటోముద్దాయి చేబ్రోలు నాస్తవ్యుడు పాటిబండ్ల నాగేశ్వరరావుకు ఆరుసంవత్సరాల కఠినశిక్ష విధించి రెండో ముద్దాయి గుంటూరు నాస్తవ్యుడు పగడాల వెంకటేశ్వరరావును శిక్ష వేయకుండా విడుదలచేసినారు.

ప్రాసిక్యూషన్ వారి కథాంశము.—1942 వ సంవత్సరము ఆగస్టు 9 వ తేదీన కాంగ్రెసు నాయకులను అరెస్టు చేసినారు. ఆ అరెస్టులతో దేశములో రాజకీయ కల్లోలము ఆరంభము అయింది. అనేకచోట్ల రైల్వేస్టేషన్లకన్నూ రైలుపెట్టెలకన్నూ నిప్పుపుట్టించినారు. బాంబులు ప్రేలినవి. 1943 వ సంవత్సరము జనవరి 26 తేదీన గుంటూరు రైల్వేస్టేషన్ గూడ్సుషెడ్‌లో బాంబు ప్రేలింది. 27 వ తేదీన ఒంగోలు రైలు స్టేషనులో బాంబుప్రేలింది. ఆ తరువాత మార్చినెల 9 వ తేదీవరకున్నూ అక్కడక్కడ బాంబులు ప్రేలుతూ వచ్చినవి. 1943 మే మాసము 16 వ తేదీన ఒకటో ముద్దాయి ఇల్లుసోదా చూసినారు. అప్పుడు ముద్దాయి ఇంట్లోలేడు. ఆ సందర్భములో ప్రేలుడుపదార్థములు మందు సామాను కొన్నికరపత్రాలు దొరికినవి. 1943 మే మాసము 17 వ తేదీన గుంటూరు బాలాపేటలో రెండోముద్దాయి ఉంటూ వచ్చిన యిల్లు సోదాచూచినారు. ప్రేలుడుకు పనికివచ్చే కొంతమందుసామాను దొరికింది. ప్రతివాది భయంకరవాతి వ్రాసిన ఉత్తరాలున్నూ దొరికినవి.

జడ్జిగారు తీర్పులో ఈ విధముగా చెప్పినారు. "నాయ్యాన్నీ బట్టిచూస్తే చట్ట విరుద్ధపు పనులు చేయడానికి తాము కాపీ-ఇతరులలో కలిసినగానీ ముద్దాయిలు కుట్రచేశారని నిర్ణయించడానికి కీలుకేకుండా ఉంది. అనుమానించడానికి కీలు అవుతూ ఉంది. అయినప్పటి అనుమానము ఎంతబలవత్తరము ఐనదయినప్పటికిన్నీ క్రిమినల్ కేసులో అనుమానము మీద శిక్ష వేయడానికి కీలులేదు. నిజంగా నేరము చేశారా అనే సందేహించవలసి ఉంటుంది. ఏ మయినప్పటికిన్నీ ప్రాసిక్యూషన్ వారు రెండో ముద్దాయి మీద నేరము స్థాపించలేక పోయినారని అంటున్నాము." అని చెప్పి రెండో ముద్దాయిని విడుదలచేసి మొదటి ముద్దాయికి ఆరు సంవత్సరాల కఠినశిక్ష విధించినారు.

ముద్దాయి నేరము చేయలేదని చెప్పుకోలేదు.

అసెస్సరుగా అంచరు మన్నా రెండో ముద్దాయి నేరస్థుడు కాడని అన్నారు. 2, 3 అసెస్సరుగా ఒకటో ముద్దాయి నేరస్థుడని అభిప్రాయము యిచ్చినారు. 1 అసెస్సరు ఒకటో ముద్దాయి నేరస్థుడు కాడని అన్నాడు. ఈ నేరములో ప్రాసిక్యూషన్ తరఫున 38 మంది సాక్షులను విచారణ చేసినారు.

బారిష్టరు జి. వి. చౌదరిగారు డి. యల్. నారాయణగారు వి. జి. కృష్ణమూర్తిగారు మొదటి ముద్దాయి తరఫున ప్లీడర్లు రెండో ముద్దాయి తరఫున యస్. వి. యల్. నరసింహముగారు ప్లీడరుగా పనిచేసినారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు వి. సూర్యనారాయణగారు ప్రాసిక్యూషను తరఫున పనిచేసినారు.

గుడ్లవల్లేరుకు హైస్కూల్

గుడివాడ, ఏప్రిల్ 12 : గుడ్లవల్లేరులో హైస్కూలు కట్టడానికి లక్షరూపాయలు వసూలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. శ్రీ వల్లభనేని బాపయ్య చౌదరిగారు తదితరులు ఇందుకై తీవ్రంగా కృషి చేస్తున్నారు.

ప్రభుత్వాధికారులు - పత్రికా ప్రతినిధులు

బళ్లారి, ఏప్రిల్ 12 : ఆదవానిలో నిన్న బళ్లారిజిల్లా (ఆంధ్ర) జర్నలిస్టుల సంఘం సమావేశం జరిగింది. టి. వి. కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు.

పత్రికా ప్రతినిధులతో స్థానిక అధికారులు సంపూర్ణంగా తోడ్పడునట్లు ప్రభుత్వంవారు ఉత్తరువులు చేయాలనీ, అధికారుల దురాజహన్యాన జరిగే సమావేశాల్లో పత్రికాప్రతినిధులకు సౌకర్యాలు కలిగించాలనీ, యీ ఉత్తరువులు ఎలా అమలు జరుగుతున్నవో తెలుసుకోటానికి అధికారులు ప్రభుత్వానికి అప్పుడప్పుడు నివేదికలను పంపేట్లు చేయాలనీ, ప్రభుత్వంవారిని కోరారు.

నాగళ్ల కృష్ణయ్యగారికి శిక్ష

తెనాలి, ఏప్రిల్ 14 : తెనాలి తాలూకా అనంతవరం వాస్తవ్యులు శ్రీ నాగళ్ల కృష్ణయ్యగారు స్వాతంత్ర్య దినోత్సవంనాడు జండాను ఎగరవేసినందుకు తెనాలి డిప్యూటీ కలెక్టరు రు 200 ల జరిమానా, జరిమానా కెల్లించనిచో 3 మాసాలశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

భారత ప్రతిష్టంభన

లండన్‌కై ముక్తు బ్రిటిష్ ప్రముఖుల లేఖ

లండన్, ఏప్రిల్ 14 : కేంద్రమంత్రి భాగతీర్థులకు యిదివరకుంటె యెక్కువ సంపూర్ణమైన బాధ్యత నొప్పగింపవలెను; రాష్ట్రములలో బాధ్యతాయుత ప్రభుత్వమును తిరిగి స్థాపింపవలెను; భారతి రాజ్యాంగనిర్మాణ ప్రారంభమునకు అవకాశము కలిగింపవలెను, అని బోర్డు ఆఫ్ అడ్వైజర్స్ కాలేజి వారు అనగా ప్రొ॥ ఆడమ్స్ గారు నయింకా ఆరుగురును నేడు లండన్ టైమ్సు పత్రికలో ఒక లేఖ వ్రాసిరి.

లేఖలో ఈ క్రింది విషయములు కలవు: భారతరాజ్యాంగసమస్య, భారతదేశ రాజకీయ భవిష్యత్తును గన్న సమస్యలను చర్చించుటకు వేవేలు ప్రభువు ఈ దేశము తిరిగివచ్చినాడు. ఆయన ఈదేశము వచ్చుటవల్ల, అనేక మహత్తరమైన సంఘటనలు పరిణామదశకు వచ్చుచున్న సమయమున తలవేసవలసియున్నదని భారత ప్రతిష్టంభనను పరిష్కారమునకు జనులు మనము వీక్షింపగలమను ఆశలు అధికముగా రేకెత్తుచున్నవి. భారతదేశములో ఒండొరులకును, భారతదేశము గ్రేట్ బ్రిటనుకును మధ్య సహకారభావమేర్పడు నూతన యుగము ప్రారంభమగునను ఆశలు గూడ అధికముగ రేకెత్తుచున్నవి. ఈ ఆశ అనేకులలో గాఢముగ ప్రబలియున్నదని మేము నమ్ముచున్నాము. ఇటీవల మీరు వ్రాసిన సంపాదకీయ వ్యాసములలో ఈ ఆశను మీరు ఘనమైనతీరులో వెల్లడించియుంటిరి. బ్రిటను ముందడుగు వేసి, గ్రిప్స్ సూచనల నవసరించి భారతదేశము రాజకీయపరిణతి నొందుటకు తోడ్పడవలెనని మీరు గాలించియుండిన సూచనతో మేము ఏకీభవించుచున్నాము. భారత ప్రతిష్టంభనా పరిష్కారమునకు గైకొనదగిన కొన్ని చర్యలను మీరు మీపత్రికలో చర్చించియేయుంటిరి. వానినిగూర్చి వివరముగా వ్రాయుట మా ఉద్దేశ్యము కాదు. ఐనప్పటికి ఈక్రింది ఉద్దేశ్యములతో ప్రభుత్వమువారు చర్యగైకొందురని అత్యధిక సంఖ్యాకులకుగల ఆశ మాకును కలుగుచున్నది. ఈఉద్దేశ్యములు లేవన, (1) ప్రస్తుత రాజ్యాంగవిధానమును అతిక్రమింపకుండానే కేంద్రమున భారతీయులకు యిదివరకుంటె యెక్కువ సంపూర్ణమగు బాధ్యతను సంక్రమింప జేయవలసియున్నది. రాష్ట్రములలో బాధ్యతాయుత ప్రభుత్వము మరల సాగుటకు అవకాశము కలిగింపవలసియున్నది. (2) భారత రాజ్యాంగవిధాన నిర్మాణమును వెంటనే ప్రారంభించుటకు వీలుకలిగింపవలసియున్నది. ఈ పనిలో యిప్పుడు నిర్బంధింపబడియున్న నాయకులు స్వేచ్ఛగాను, బాధ్యతతోను కలిసి పనిచేయుటత్యవసరమైయున్నది.

ఈ విషయ సమయమున వేవేలు ప్రభువుపై గల భారమును, అంతకంటె యెక్కువగా, ఆయన ఈ దేశములో యే మహాశయులతో సంప్రదించుచున్నాడో వారిపైగల భారమును మేము బాగా గాసుర్తించి బాధ్యతతో ఈ లేఖ వ్రాయుచున్నాము. ఇంతియగాదు. ఈ సమయమున భారతదేశము రాజకీయముగా పడుచున్న కష్టపరంపరలను తొలగించుతనయత్నము ప్రపంచమునందలి విభిన్న దేశముల కష్టములను తొలగించుటకు చాలవరకు తోడ్పడునను దృఢనిశ్చయముతో గూడ మేమిట్లు వ్రాయుచున్నాము."

ఈలేఖలో ప్రొ॥ఆడమ్సుగారుగాక ఈ క్రిందివారు సంతకములు చేసియున్నారు: మార్గరీక్రియుగన్య (ఆక్సుఫర్డు సోమరవిల్లీ కళాశాల మాజీప్రిన్సిపాలు) ఏ. డి. లిండ్సే (ఆక్సుఫర్డు బాలియల్ కళాశాల మాస్టరు) ఎఫ్. పెథిక్‌లారెన్సు (సార్డ్ల మెంటులో కార్మికపక్ష సభ్యుడు) నార్మన్ మూడాల్. కారల్‌హీత్, హాడ్జీగారలు.

కవిరత్న సన్మానం

కడపలో ఈ 11 వ ప్రొద్దు టూరు తాలూకా పర్లపాడు వాస్తవ్యులను కవిరత్న శ్రీ కె. వి. ఎస్. సుబ్బారెడ్డిగారిని వైభవంగా సన్మానించారు. సభకు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు అధ్యక్షత వహించారు. దైవప్రార్థన కవిగారి కావ్యపఠనం జరిగిన తరువాత శ్రీ ఉమామహేశం, పైరెడ్డి రంగారెడ్డి, రేనాడు పత్రికవారు కవిగారిని ప్రశంసిస్తూ సభ్యులను చదివారు. శ్రీ వెంకటప్ప (శ్రీ. ముస్సఫ్) గారు సాయంత్రంసభ ప్రారంభోత్సవం చేశారు. డి. రామసుబ్బారెడ్డిగారు సన్మానపత్రికి సమూలు అయిన మొత్తం మూడువేల పైచిల్లర రూపాయలూ ఒక పట్టుశాలువానూ, నెండిపల్లెంలో ఉంచి కవిగారికి సమర్పించారు. శ్రీ ఉమామహేశం, పాదలి రామస్వామి, శ్రీనాములు, నెల్లాల మైసూరయ్యగార్లు సన్మానపత్రాలు సమర్పించారు. శ్రీ జనమంచి సుబ్రహ్మణ్యశర్మ, బుళం నారాయణరెడ్డి, భూతపురి నారాయణస్వామి, ఏ. కే. మున, పైరెడ్డి రంగారెడ్డిగార్లు కవిగారినిగురించి ఉపన్యసించారు. శ్రీ భర్మాపురం చన్నారెడ్డిగారు కవిగారికి స్వయంగా నూటపదార్లను బహూకరించారు. డాక్టర్ శంకర శర్మగారు కొంత రొక్కాన్ని సమర్పించారు. గాజులపల్లె వీరభద్రప్పగారు ఒక భర్దరు శాలువను బహూకరించారు.

చెన్నరాష్ట్రంలో ఆహార పరిస్థితి

కొంతవరకు సంతృప్తికరంగా నున్నది

మదరాసు, ఏప్రిలు 14: మదరాసు ప్రభుత్వ ప్రకటనలో యీ క్రింది విషయములు కలవు. గత మార్చి రెండో పక్షంలో చెన్నరాజధాని దక్షిణ జిల్లాల్లో కొద్దిగా వానలు పడినవి. వరి ధాన్యం నాట్ల ఊడ్పులు కొన్ని ప్రాంతాలలో సాగినవి. పెరిగిన పైరులు స్థితి బాగానే ఉంది. కొన్ని జిల్లాలలో జొన్నలు కూడా ప్రారంభమయ్యాయి. కొన్ని చోట్లలో రప్పతిత్తి ప్రదేశాలలో సంటలు బాగానే దుంకుడు. వెల్లగాయలలో పరిపంట సామాన్యం. కంటె తక్కువగా నుండెను. జొన్నలు సరిగా పండలేదు.

రాష్ట్రంలో ఆహారపరిస్థితి చాలావరకు సంతృప్తికరంగానే వుంది. ఆహార ధాన్యాల సప్లయిలు బాగానే యున్నది. వడ్లు, జొన్నలు, రాగులు మున్నగునవి మార్కెటులోకి విశేషంగా అమ్మకానికి వస్తోంది. కడప, మధుర, నీలగిరి, రామ్నాడు, తంజావూరు జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో మినుముల సప్లయి తక్కువగా నుండుట తప్ప యితర కాయగూరల సప్లయి యన్నిస్థలాల్లో బాగానే యున్నది.

నోనుముల సప్లయి కూడా కావలసినంత ఉంది అనంతపూరు, బల్లారి చిత్తూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో గోరుమపిండి అరుదైయున్నది. రాష్ట్రేతర ప్రాంతాలనుండి యీ రాష్ట్రానికి పశుంగోజులలో బియ్యం 3,747 టన్నులు, జొన్నలు వగైరా 2,100 టన్నులు కాయగూరల 2513 టన్నులు, గోరుమలు, దాని పదార్థాలు 3,013 టన్నులు సరకు వచ్చాయి.

కడప, గుంటూరు, మలబారు, మధుర, నీలగిరి, రామ్నాడు, తిరునల్వేలి జిల్లాలలో కొన్ని ప్రాంతాలందు కట్టెల సప్లయి వాలకున్నది. ఈ కొరతను భర్తీచేయుటకు ఆయా జిల్లాల కలెక్టర్లు యత్నిస్తున్నారు.

మదరాసు నగరమందు ప్రభుత్వ కేంద్రాలలో కట్టెల సప్లయి కొద్దిగా అభివృద్ధి గాంచినది. ఏప్రిలులో యింకా ఎక్కువ కట్టెల సప్లయిలు చెప్పించుటానికి ప్రయత్నం జరుగుచూఉంది.

రేషనింగు

రాష్ట్రంలో అన్ని మునిసిపలు పట్నాలలోను మలబారులో గ్రామ ప్రాంతాలలోనూ రేషనింగు విధానం సంతృప్తికరంగా అమలు జరుగుతోంది. కొన్ని ప్రాంతాలలో కార్డులు లేకుండా అమలుపరుచబడిన రేషనింగు కూడా బాగానే పని చేస్తోంది. దక్షిణ కనరాజిల్లాలో రెండు తాలూకాలలోను, కోయంబత్తూరు విశాఖపట్నం జిల్లాలలో యీ రేషనింగు పద్ధతి కొద్దికాలంలో అమలులో పెట్టబడును.

మదరాసు రేడియో

ఏప్రిల్ 18 బుధవారం

(వి. యు. యం, 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 6-50 టి. సూర్యనారాయణ. మ॥ 1-0; సా॥ 5-30 ఏ. వి. నారాయణప్ప. మ॥ 2-10 యం. జీవాంబిత్తె. మ॥ 2-30 టి. కేశవులు (విడేలు) మ॥ 3-0 శాంతిప్రభు. రా॥ 7-15; రా॥ 8-15 యస్. ఏ. సుందరం. రా॥ 8-0 తమిళప్రసంగం. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 నేటికథిత. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 8-15 ఈరోడు విశ్వనాథయ్యరు (ఫిడేలు) సా॥ 6-0; రా॥ 8-45 కే. యస్. సుందరకామాక్షి. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు దరలు

మదరాసు, ఏప్రిల్ 16 :

వేరుసెనగ : (531 పౌండ్ల 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రాత్తరకం మెషినపప్పు డిలీవరీ ఆప్షనుపై 55-12-0 పేరుసెనగ మామూలు (ఇంగ్లీషు కాండి 500 పౌండు గంటి) 1-కి నెత్తురకం స్టాకులేదు ఎక్సు పెర్లర్ (పేల్స్ బాక్సుతో సహా) 158-0-0 ఇంకాయమామ 38 పౌండుగల డబ్బా 1-కి స్టాకులేదు కొబ్బరి కాయలు (పిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0 : రెండోరకం కొరడాచేరి 95-0-0-105-0-0 : ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెర్లరు ఇంగ్లీషు కాండి 500 పౌండుగంటి 200-0-0. పత్తికాయ : కాస్పూరు 52-6-0 53-1-0.

బంగారు, వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరము 1.కి (ఎర్లరరర) 51-12-0 పెట్లా బంగారు తులం 75-12-0. పీతువెండి తులము 100-కి (రెడి) 136 8-0 తులం వెండి 1-కి 1-6-0 పేల్సుబాక్సు ప్రత్యేకం.

నూలుధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0. 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం కొరారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కాప్సిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32-8-0.

ఏకగ్రీవముగా అమోదింపబడినది

స్వస్తిక్ పరిమళ కోస్టరాయిల్

SWASTIK

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్., బొంబాయి 15.

451 NAS

సేల్సు డిపో: 158 బి, బ్రాడ్వే, జి. టి., మదరాసు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు

రిజిస్టర్డు

నెం. 61228 నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మాపద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— సి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

రిజువైన్ ఔషధక్రమముచే

యౌవనపు ఆనంద దినములు తిరిగి పొందండి.

యౌవనం తిరిగి పొందేది ఎట్లు?

ఆశ్చర్యమేమంటే యౌవనం వారంరోజులలో తిరిగి ఉదయిస్తుంది కాని ఈ వారంరోజులూ నిష్కర్షగా ఆత్మనిగ్రహం అవలంబించాలి. కాబట్టి ఇంద్రియనిగ్రహించగలవారు ఈ ఔషధం ఉపయోగించాలి. మొదటిరోజునే ఒక అద్భుతమైన మార్పు కనబడుతుంది. చెయ్యవలసిందంతా దీనిని వారంరోజులు నిగ్రహించటం. ఆపైన సంవత్సరాలతరబడి మీరు తిరిగి జవసత్వాలు లోపించవు. రెండు మందులున్నవి - ఒకటి లోపలకు పుచ్చుకొనేది, రెండవది పైపూతకు. ఈ ఔషధ క్రమమంతా కలిసి రిజువైన్ అని ప్రసిద్ధిపొందింది. లోపలి మందు మొదటి మోతాదే సర్వసంపూర్ణమైన మార్పు ఆరంభమైనట్లు మహత్తరంగా పనిచేస్తుంది. పైపూత మందుకూడా మొదటిరోజునుంచే అద్భుతశక్తి చూపిస్తుంది. మనిషినివ్వరపోతాడు. ఏమంటే ఒక సముద్రమంత శక్తి, ఉత్సాహం, విద్యుత్ప్రవాహంగా పొంగినస్తుంది. ఈ ఔషధములను ఆరోగ్యవంతుడుపయోగించినా అతడు పూర్తియౌవనం ఆనందిస్తాడు.

వెల: పూర్తి క్రమం రు. 5/- పోస్టేజి అ. 10/-లు అదనము.

7 రోజులు పూర్తిగా ఆత్మనిగ్రహం అవలంబిస్తామని వాగ్దానం చేసే వారికే ఈ మందులు పంపబడుతవి.

Address to - AKSIRI DAWAKHANA,
Kalan Mahal (A. P. M.) P. B. 41, DELHI.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమర్దుడు, దెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స: కాయదాగు దివితము. టి. పి. రెడ్డి. ప్రొప్రయిటరు. టి. రెడ్డిలండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

కోలా నూతనహెూరిహారికి తలవెంట్రుకలనుపెంచును